మున్సిపల్ కార్మికుల సమ్మె ప్రారంభం



పీఎఫ్ ,ఈఎస్ఐ వెంటనే జమ చేయాలి
చర్చలు జరిపిన మున్సిపల్ కమిషనర్, అధికారులు
వాగ్వావాదం, చర్చలు విఫలం
సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్

నవతెలంగాణ-జహీరాబాద్

మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల పెండింగ్‌లో పీఎఫ్ ఈఎస్ఐ జమచేయాలని, విత్ డ్రా సమస్యపై ఆందోళన నిర్వహించిన పరిష్కరించకుండా, డబ్బుల్ని జమ చేయకుండా నిర్లక్షంగా వ్యవహరించడం సరైనది కాదని, అందుకే సమ్మె చేయడం జరుగుతుందని, తక్షణమే పెండింగ్లో ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు జమ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ అన్నారు. గురువారం సమ్మె ప్రారంభించిన సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ తక్షణమే సమస్యను పరిష్కారం చేయాలని, లేనియెడల ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమ్మె టెంట్ వద్దకు వచ్చి కమిషనర్, ఇతర అధికారులు సమస్య పరిష్కరిస్తాం సమ్మె విరమించాలని కోరగా వెంటనే పీఎఫ్, ఈఎస్ఐ జమచేయాలని, విత్ డ్రా సమస్యను పరిష్కారం చెయ్యాలని, జీతాలు ఇవ్వాలనీ 15రోజులుగా ఆందోళన జరుగుతున్నా ఎందుకు పట్టించుకోలేదని, పై సమస్యలను పరిష్కరిస్తే సమ్మె విర మిస్తామని చెప్పడం జరిగింది. కమీషనర్, అధికారులతో వాగ్వాదం జరిగింది. చర్చలు విఫలం అయ్యాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు కామయ్య, శ్రీనివాస్, యశోద, చంటి, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
శుక్రవారం | 15 నవంబర్ 2024 | www.navatelangana.com

కులగణన సర్వేలో వ్యక్తిగత వివరాలు సేకరించొద్దు



ప్రజల సందేహాలను అఖిలపక్షంలో నివృత్తి చేయాలి
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్

నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వే పేరుతో వ్యక్తిగత వివరాలు సేకరించడం తగదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశ జనాభా లెక్కల్లో కులగణన చేర్చాలనే చర్చ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నదన పేర్కొన్నారు. ఈ సర్వే పత్రంలో కులంతోపాటు ఆస్తులు, రాజకీయ, వ్యవసాయ భూములకు సంబంధించిన వ్యక్తిగత వివరాలతో కూడిన ప్రశ్నలున్నాయని వివరించారు. ఆ వివరాలు ఇవ్వడానికి పలు అనుమానాలు, వ్యతిరేకత ప్రజల్లో వ్యక్తమవుతు న్నాయని తెలిపారు. అటువంటి ప్రశ్నలను మినహాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. వ్యక్తిగత ప్రశ్నలకు సంబంధించిన వివరాలు వెల్లడించడానికి ప్రజలు విముఖత వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. కొన్ని చోట్ల ఎదురు తిరుగుతున్నట్టు, దాడులు చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయని తెలిపారు. రేషన్ కార్డులు తొలగించడానికి, సంక్షేమ పథకాలు రద్దు చేయడానికే ఈ సర్వే చేస్తున్నారంటూ ప్రజల్లో సందేహాలు రేకెత్తుతున్నాయని పేర్కొన్నారు. కొన్ని చోట్ల సర్వే చేస్తున్న వారిని వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్లను అనుమానించే సందర్భాలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. అందువల్ల పై అంశాలపై ప్రభుత్వం స్పందించి, అఖిలపక్ష సమావేశం నిర్వహించి సందేహాలను నివృత్తి చేయాలని కోరారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోంది

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు



నవతెలంగాణ-నంగునూరు

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఆరోపించారు. మండలంలోని సిద్దన్నపేట గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గురువారం సాయంత్రం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి, వడ్లు పండించిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. వడ్లకు రూ.2300లు మద్దతు ధర ఉంటే.. రైతులు 1900కే ధాన్యాన్ని అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రూ.500ల బోనస్ బోగస్ అయిపోయిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వానకాలం రైతు బంధు వేయలేదన్నారు. కేసీఆర్ హయాంలో ఎన్ని అడ్డంకులు వచ్చినా.. అన్నింటిని ఎదుర్కొని రైతులకు పెట్టుబడి సాయం చేశారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి వడ్లు కొనుగోలు చేయకపోతే అధికారులను ఎవ్వరిని అడగట్లేదని, కానీ మద్యం అమ్మకాలు చేయకపోతే ఎక్సైజ్ సూపరింటెండెంట్, సీఐలను ట్రాన్స్‌ఫర్ చేశారన్నారు. తెలంగాణాను రేవంత్‌రెడ్డి తాగుబోతులను చేయాలనుకుంటున్నారని, ఆడబిడ్డల పుస్తెలు తెంపాలని చూస్తున్నారని ఆరోపించారు. మహరాష్ట్రకు వెళ్లి తెలంగాణలో రైతులకు రూ.500 బోనస్ ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని, ఎక్కడ ఇస్తున్నారో చెప్పాలన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి, వడ్లు కొనుగులో చేయాలని, మద్దతు ధర చెల్లించాలని కోరారు. సిద్ధిపేట జిల్లాలో ఇప్పటి వరకు ఎక్కడ సన్న వడ్లు కొనుగోలు చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లకు సున్న.. దొడ్డు వడ్లకు గుండుసున్న పెట్టిందన్నారు. తాజా మాజీ ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలను బలపర్చండి

సీపీఐఎం మహాసభలకు విరివిగా విరాళాలివ్వండి
సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం.యాదగిరి



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజా పోరాటాలను బలపర్చాలని, సంగారెడ్డిలో జరిగనున్న సీపీఐఎం రాష్ట్ర మహాసభల జయప్రదం కోసం విరివిగా విరాళాలు ఇవ్వాలని సీపీఐఎం సంగారెడ్డి ఏరియా కమిటీ కార్యదర్శి ఎం.యాదగిరి ప్రజల్ని కోరారు. 2025 జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో సీపీఐఎం రాష్ట్ర 4వ మహాసభలు జరుగుతున్న సందర్భంగా గురువారం సీపీఐఎం ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో ఇంటింటికి సిపిఎం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి విరివిగా విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం. యాదగిరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాల వల్ల పారిశ్రామిక రంగాన్ని వ్యవసాయ రంగాన్ని దివాలా తీయించిన పరిస్థితి ఉందన్నారు. విద్య, వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షల మారిందన్నారు. ఆర్థిక అసమానతలు పెద్ద ఎత్తున పెరిగాయని ఆయన అన్నారు. ప్రజలు చమటోడ్చి నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం అంబానీ, ఆదాని లాంటి బడా కార్పోరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్మేస్తుందని మండిపడ్డారు. సమస్యలపై ప్రజలను సంఘటితపర్చుతూ, లౌకిక, ప్రజాస్వామ్య, విలువల పరిరక్షణకై , అవినీతి, అధిక ధరలు, నిరుద్యోగంకు వ్యతిరేకంగా, కార్మిక, రైతాంగ హక్కుల రక్షణ కోసం, కనీస వేతనాల కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఐ(ఎం)ను ఆదరించి, అండగా నిలబడతారని ఆయన ప్రజలకు పిలుపు నిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికై నిత్యం పోరాడుతూ ముందుకు సాగుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకురాలు మనీ, పద్మ, రమా, సుజాత, రజిత, మల్లమ్మ ఎల్లమ్మ, రాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

భాష్యంలో బాలల దినోత్సవం

నవతెలంగాణ -సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని శ్రీ భాష్యం స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థినీ ,విద్యార్థులు బాగా చదువుకొని సమాజంలో ఉన్నత స్థానానికి ఎదగాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన పలు సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, పాఠశాల చైర్మన్ అశోక్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట్ నాయుడు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు..

ధాన్యం కొనుగోళ్లలో.. అప్రమత్తంగా ఉండాలి



- ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-సంగారెడ్డి/సిద్దిపేట కలెక్టరేట్/ మెదక్

జిల్లాల్లో ధాన్యం కొనుగోలులో ఎక్కడ ఎలాంటి చిన్న సమస్య కూడా ఉత్పన్నం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి మంత్రి కొండా సురేఖ తెలిపారు. గురువారం హైదరాబాద్ నుంచి ధాన్యం కొనుగోలు విషయమై ఉమ్మడి మెదక్ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ల విజయవంతంగా జరిగేలా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు. ట్రాన్స్‌పోర్ట్, మిల్లర్ల విషయంలో రైతులకు సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. జిల్లాల్లో రోజువారిగా జరిగే ధాన్యం కొనుగోలు గురించి తెలుసుకోవడంతో పాటు నివేదికలను కూడా తెప్పించుకొని పర్యవేక్షించాలన్నారు. అదేవిధంగా ప్రతిరోజు సాయంత్రం జిల్లాల్లో జరిగిన కొనుగోలు నివేదికలను పంపించాలన్నారు. దొడ్డు, సన్న వడ్ల కొనుగోలు కొరకు వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. సన్న వడ్లకు ఇచ్చే బోనస్ విషయంలో అలస్యం జరగకుండా చూడాలని పేర్కొన్నారు. బయటి రాష్ట్రాల నుంచి కొనుగోలు కేంద్రాలకు ధాన్యం దిగుమతి కాకుండా జిల్లా బార్డర్‌లలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి కట్టుదిట్టం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు కొనుగోలు జరిగిన 48 గంటలలో రైతులకు డబ్బులు అందేలా చూడాలన్నారు. అకాల వర్షాలతో ధాన్యం తడిసి పాడవకుండా వాతావరణ శాఖ అధికారుల సూచనల మేరకు రైతులను అప్రమత్తం చేయాలన్నారు. పత్తి కొనుగోలు కేంద్రంలో టార్పలిన్లు, గన్ని సంచులు, మాయిస్చర్ మిషన్ తదితరాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. కొనుగోలు విషయంలో రైతులు గందరగోలానికి గురికాకుండా చూడడంతో పాటు, పండించిన చివరి గింజ వరకు కొనుగోలు జరుగుతుందనే విషయం రైతులకు చేరేలా చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లు క్రాంతి వల్లూరు, ఎం.మనుచౌదరి, రాహుల్ రాజ్, సిద్దిపేట అదనపు కలెక్టర్(రెవెన్యూ) అబ్దుల్ హమీద్, సివిల్ సప్లై డిఎం. ప్రవీణ్, సివిల్ సప్లై అధికారి తనూజ, మార్కెటింగ్ అధికాం నాగరాజు, ఉమ్మడి మెదక్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పిల్లలకు బాల్యం చాలా విలువైనది

- సహారా ప్రైమరీ రిహబిలేషన్ సెంటర్‌లో సేవలు భేష్
- బాలల దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు





నవతెలంగాణ-సంగారెడ్డి

పిల్లలకు బాల్యం చాలా విలువైనదని కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని హాస్టల్ గడ్డ ప్రాంతంలో ఉన్న సహారా ప్రైమరీ రిహాబిలిటేషన్ సెంటర్లో బాలల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ పిల్లలకు పువ్వులు, పుస్తకాలు, చాక్లెట్లు, అందిస్తూ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "పిల్లల సంతోషమే మన అభివృద్ధికి కీలక చిహ్నం. అందుకే వారి బాల్యాన్ని పరిరక్షించాలనే కర్తవ్యాన్ని మనందరం నెరవేర్చాలి," అని సూచించారు. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ పిల్లలకి అందుతున్న సేవల్లో తమ వంతు బాధ్యతగా పాలు పంచుకోవాలని, చిన్నారులు సంతోషంగా పెరుగుతారు అంటే సమాజం సంతోషంగా ఉంటుంది కలెక్టర్ తెలిపారు. పిల్లలకు బాల్యం చాలా విలువైనదని అన్నారు. ఈ రిహాబిలిటేషన్ సెంటర్లో 60 మంది దివ్యాంగ పిల్లలకు రకరకాల సేవలందించడం మానవత్వానికి నిదర్శనం అన్నారు. ఈ సెంటర్లో దాదాపు 7 రకాలుగా సేవలు అందుతున్నాయని మానసిక, శారీరక దివ్యాంగులకు సేవ చేయడం ఉత్తమన్నారు.విద్యావంతులైన ప్రత్యేక సిబ్బందిని ఉంచి పిల్లలకు మంచి విద్య, ఆరోగ్యం, జీవన నైపుణ్యాలు అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారు. ఈ రిహాబిలిటేషన్ సెంటర్ ద్వారా పిల్లలకు అందుతున్న శిక్షణలు, వారి ఆరోగ్య నిర్వహణ అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. మానసిక దివ్యాంగులకై ప్రత్యేక కౌన్సిలింగ్, ప్రోత్సాహక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసం పెంపొందించే ప్రయత్నం చేస్తున్నారు. స్వయంగా దివ్యాంగ పిల్లలతో ముచ్చటించారు. పిల్లల సమస్యలు, అభిరుచులు, ఆకాంక్షల గురించి తెలుసుకుంటూ వారి మనసులు నింపే విధంగా మాట్లాడారు. దివ్యంగా పిల్లల తల్లులతో మాట్లాడాలని ఇక్కడ సేవలు చాలా బాగున్నాయని కలెక్టర్ వివరించారు. సహారా సంస్థ వ్యవస్థాపకులు మటం శంకర్ ను అభినందించారు. ఈ సందర్భంగా మటం శంకర్ మాట్లాడుతూ మాట్లాడుతూ సాహారా స్వచ్ఛంత సంస్థ అదర్వంలో ప్రైమరీ రిహాబిలిటేషన్ సెంటర్, మానసిక ఎదుగుదల, శారీరక ఎదుగుదల, ఇంటలెక్చువల్ డెవలప్మెంట్, కాగ్నిటివ్ డెవలప్మెంట్, ఇతర సామాజిక అభివృద్ధి తదితర అంశాల్లో లోపం ఉన్న పిల్లలకి ఫిజియో థెరపిస్ట్, స్పీస్ థెరపిస్ట్, అక్యుపేషన్ థెరపిస్ట్, బిహేవియర్ థెరపిస్ట్ వీరి ద్వారా రకరకాల థెరపీలు అందించి వారు త్వరిత గతిన అభివృద్ధి చెంది మామూలు పిల్లల్లాగా అయ్యేటట్టు కృషి చేస్తున్నామని కలెక్టర్కు వివరించారు.తల్లి తండ్రులు రీహాబిలిటేషన్ రావడానికి వెళ్లడానికి ఎలక్ట్రిక్ ఆటోను అలాగే ఇయరింగ్ హెడ్ ని, వికలాంగత సదరం సర్టిఫికేట్‌ని, పొందడంలో కలిగినటువంటి కొన్ని సమస్యలను కలెక్టర్కు తెలియజేశారు. పిల్లలకి ఇయరింగ్ హెడ్ అందించడం లో సర్జరీలో చేయించడంలో, వారు రావడానికి వెళ్లడానికి కావలసినటువంటి ఎలక్ట్రిక్ ఆటో ని ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమం లో సహారా సంస్థ సీఈఓ ప్రతిమ రెడ్డి, సహారా ప్రైమరీ రిహాబిలేషన్ సెంటర్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

కార్మికులకు కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు అన్నారు. నారాయణఖేడ్ డివిజన్ కేంద్రంలో అంబేద్కర్ భవన్లో కార్మిక రంగాల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మున్సిపల్ , గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుకూలంగా కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలన్నారు. అలాగే గ్రామ పంచాయతీ కార్మికులకు మూడు నుండి ఆరు నెలల పాటు పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెంచిన వెయ్యి రూపాయలు తక్షణమే అమలు చేయాలన్నారు. కార్మికులకు రిటర్మెంట్ బెనిఫిట్ అందే విధంగా చూడాలన్నారు. కార్మికులకు కాస్మాటిక్స్, ఎలక్షన్లో చేసిన డ్యూటీ డబ్బులు చెల్లించాలని అన్నారు. కేంద్రం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక కార్మిక చట్టాలను రద్దు చేయాలని అన్నారు. చలికాలం కాబట్టి కార్మికులకు గరంకోట్ (స్వెటర్స్) అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేనియెడల ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ డివిజన్ కార్యదర్శి నల్లవెల్లి రమేష్, కార్మికులు చంద్రకళ, శకుంతల, కుమార్, ఏసు, నాగన్న నర్సింలు, అంజయ్య, లక్ష్యయ్య, తుక్కరాం, బాలప్ప, పాపరావు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వం

- సీపీఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జే వెంకటేష్
- ప్రభుత్వ రంగాన్ని కాపాడుకుంటేనే కార్మిక వర్గానికి భవిష్యత్తు
- ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని సీపీఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జే వెంకటేష్ అన్నారు. గురువారం పటాన్ చెరులోని శ్రామిక భవన్ లో సీపీఐఎం రాష్ట్ర నాల్గవ మహాసభలను పురస్కరించుకొని "ప్రభుత్వ రంగం ప్రైవేటీకరణ-మన కర్తవ్యం" అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పూర్తిగా ప్రైవేటీకరణకు అనుకూలమని ,ప్రభుత్వ రంగాన్ని మొత్తం నిర్వీర్యం చేయడమే ఆయన అజెండా అని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ రంగాన్ని మొత్తం ప్రైవేటీకరణ దిశగా మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, ప్రైవేటుకరణకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్య ఉద్యమాలు చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం రంగాన్ని కాపాడుకుంటేనే కార్మిక రంగానికి భవిష్యత్తు అని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగమే లేకపోతే కార్మికులకు హక్కులు, సౌకర్యాలు ఉండవని ఆయన అన్నారు ,మోడీ ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని,ప్రైవేట్ కరణను అత్యంత వేగంగా అమలు చేస్తుందని విమర్శించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని, ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులు చేసే పోరాటంకి ప్రజల మద్దతు కూడా గట్టాలని ఆయన విజ్ఞప్తి వేశారు. కార్మికులు, ప్రజలందరూ ఉద్యమిస్తే ఏ ప్రభుత్వం అయినా దిగిరాక తప్పదన్నారు. ప్రభుత్వ రంగం లేకపోతే సామాజిక న్యాయం ఉండాధని ఆయన అన్నారు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మహిళలు, వికలాంగులకు ఎటువంటి హక్కులు, సౌకర్యాలు ఉండావని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగాన్ని చూసే ప్రైవేట్ రంగంలో అనేక హక్కులు, సౌకర్యాలు సాధించడం జరిగిందని ఆయన అన్నారు, ప్రభుత్వ రంగం కోసం అందరూ ఉద్యమించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ సెమినార్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి మల్లేష్, కే రాజయ్య లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, మల్లేశం ,నాగేశ్వరరావు, పెంటయ్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని శాంతి నగర్ సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్ లో నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఈ.కరుణాకర్ రెడ్డి, డైరెక్టర్ ఈ.విజయ కుమార్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఈ.అరుణారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ హెడ్ ఈజయబాల రెడ్డిలు కలిసి నెహ్రూ చిత్ర పటం ముందు జ్యోతి ప్రజ్వలన చేసి బాలల దినోత్సవ వేడుకల్ని ప్రారంభించారు. చిరంజీవి మోక్ష , సహస్ర చేసిన సంగీత , నృత్య ప్రదర్శనతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణతో ఉన్నవారు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని తెలియజేశారు.

నవతెలంగాణ-జహీరాబాద్





పట్టణ పరిధి అల్లిపూర్ శ్రీకృష్ణవేణి పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. బాలల దినోత్సవ సందర్భంగా శ్రీకృష్ణవేణి పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు నృత్యాలతో అందర్నీ అలరించారు.ఈ సందర్భంగా పాఠశాలలో కబడ్డీ, బ్యాట్మింటన్, రన్నింగ్ మొదలగు ఆటల పోటీలు నిర్వహించారు క్రికెట్ టోర్నమెంట్ కూడా నిర్వహించారు. ఈ ఆటల పోటీలలో విద్యార్థులు ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. వీటిలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేశారు.పాఠశాల చైర్మన్ విదిరే అశోక్ రెడ్డి గారు క్రీడల యొక్క గొప్పతనం తెలిపి విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపారు.ప్రిన్సిపల్ వి. దినేష్ గారు బాలల హక్కుల గురించి చాలా చక్కగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వేదిరే అశోక్ రెడ్డి , పాఠశాల ప్రిన్సిపల్ దినేష్ సార్ , వశిష్ట మేడంగారు వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ మేడం, మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

ఆర్ ఎల్ ఆర్ పాఠశాలలో...

పట్టణంలోని ఆర్ ఎల్ ఆర్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు వివిధ రంగాల లో నిర్వహించిన పోటీల్లో పాల్గొని విజయతలకు నిలిచినటువంటి విద్యార్థిని విద్యార్థులకు ప్రిన్సిపల్ కవితా రెడ్డి బహుమతులను ప్రదనం చేశారు.

నవతెలంగాణ-చౌటకూర్

మండలంలోని వివిధ పాఠశాలల్లో బాలల దినోత్సవం పురస్కరించుకొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి విద్యార్థుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు ఎంఈఓ కృష్ణారెడ్డి తెలిపారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులతో మీటింగ్ ఏర్పాటు చేసి విద్యార్థులు చదువుపై ఎక్కువ సమయాన్ని కేటాయించే విధంగా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు స్థానిక పాఠశాలల్లో గురువారం బాలల దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలను చేపట్టి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. స్వయంపాలన దినోత్సవ కార్యక్రమం ప్రత్యేకంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కళింగ కృష్ణ కుమార్ ఆయా పాఠశాలలో అధ్యాపక బృందం సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

సామాజిక బాధ్యతను చాటిచెప్పిన ఎంబీఏ విద్యార్థులు

కేర్ ఎన్ లవ్ అనాథాశ్రమ చిన్నారులతో ఉత్సాహభరితంగా 'జాయ్ ఆఫ్ గివింగ్'







నవతెలంగాణ-పటాన్‌చెరు

వ్యాపార మేళకువలే కాదు, సామాజిక బాధ్యత కూడా తమ మీద ఉందన్న స్ఫూర్తిని చాటేలా గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాద్ ఎంబీఏ విద్యార్థులు గురువారం 'జాయ్ ఆఫ్ గివింగ్' (ఇవ్వడంలో ఉన్న ఆనందం) కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని, గాజులరామారంలోని కేర్ ఎన్ లవ్ అనాథాశ్రమానికి చెందిన 44 మంది చిన్నారులు, ఇద్దరు సిబ్బందిని గీతంకు ఆహ్వానించి, రోజంతా వారితో ఆడి పాడుతూ, తమలోని సామాజిక స్పృహ, కరుణలను హృదయపూర్వకంగా ప్రదర్శించారు.అనాథ శరణాలయం వార్డెన్ స్వర్ణలత ఆధ్వర్యంలో చిన్నారులు చిరునవ్వులు చిందించేలా ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పలు వినోదాత్మక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. చిన్నారులందరికీ ఎంబీఏ విద్యార్థులు అందమైన బహుమతులను అందించి, తమలో మూర్తీభవించిన దాతృత్వం, దయ స్ఫూర్తిని చాటిచెప్పారు. సామాజిక శ్రేయస్సుకు దోహదపడేలా, ఇందులో పాల్గొన్న వారందరిలో ఆశ, సానుకూల భావాన్ని కలిగించారు.ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, బీ-స్కూల్ ఇన్ ఛార్జి డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా తదితరులు పాల్గొని ఆహూతులందరిలో ఉత్సాహాన్ని నింపడమే గాక ఇటువంటి కార్యక్రమాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.ఎంబీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థి పూజ ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనకు చిన్నారుల నుంచి ఉత్సాహభరితమైన స్పందన లభించింది. ఈ కార్యక్రమం జరుపుకోవడానికి ఉద్దేశించిన సృజనాత్మకత, ఆనందానికి ఆమె ప్రదర్శన ఉదాహరణగా నిలిచింది. బీ-స్కూల్ అధ్యాపకులు డాక్టర్ నాగప్రియ, డాక్టర్ శ్రీకాంత్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

విజయవంతంగా ముగిసిన పరిశోధనా మెథడాలజీ కోర్సు

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ (ఐసీఎస్ఎస్ఆర్) సౌజన్యంతో, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాద్ లో ఈనెల 4 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించిన పది రోజుల రీసెర్చ్ మెథడాలజీ కోర్సు (ఆర్ఎంసీ)ని విజయవంతంగా ముగించినట్టు కోర్సు సహ-డైరెక్టర్ డాక్టర్ మనోజ్ కుమార్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఆధునిక విద్యావసరాలకు సరిపోయే పరిశోధనా నైపుణ్యాలతో స్కాలర్లను సన్నద్ధం చేయడం లక్ష్యంగా దీనిని నిర్వహించామన్నారు. ఈ కోర్సును ఐపీఈ పూర్వ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్.కె.మిశ్రా ప్రారంభించగా, దేశంలోని పలు విద్యా సంస్థలకు చెందిన విశిష్ట అధ్యాపకులు ప్రొఫెసర్ మహమ్మద్ అబ్దుల్ అజీమ్, ప్రొఫెసర్ రూపేష్ కుమార్, ప్రొఫెసర్ రవికాంత్, ప్రొఫెసర్ నిత్య సుందర్ నందా, ప్రొఫెసర్ జ్యోతిశ్రీ, ప్రొఫెసర్ ఇ.రాజేష్, ప్రొఫెసర్ శివోహం సింగ్, ప్రొఫెసర్ వినోద్ కుమార్, ప్రొఫెసర్ ఎం.పీ.గణేష్, ప్రొఫెసర్ మురుగన్ పట్టుస్వామి తదితరులు పరిశోధన ప్రాథమిక అంశాల నుంచి గుణాత్మక పద్ధతులు, సంక్షిప్త పరిశోధన, సిద్ధాంత వ్యాస రచన, సాహిత్య సమీక్ష, నమూనా డిజైన్ అంశాలను పరిచయం చేసినట్టు వివరించారు. ఈ కోర్సు ముగింపు కార్యక్రమంలో జీఎస్బీ ఇన్ ఛార్జి డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా పాల్గొని ఉన్నత పరిశోధన, సహకారం, బలమైన పరిశోధన సంస్కృతి ప్రాముఖ్యతను నొక్కి చెప్పినట్టు తెలిపారు. డాక్టర్ కెఎస్ రేఖ, డాక్టర్ శోభా మిశ్రా ఈ కోర్సును సమన్వయం చేసినట్టు పేర్కొన్నారు...

నేటి బాలలే రేపటి పౌరులు



నవతెలంగాణ-న్యాల్ కల్

నేటి బాలలే రేపటి భావి పౌరులుగా తీర్చిదిద్దాలని రేజింతల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సఫియా సుల్తానా అన్నారు. గురువారం బాలల దినోత్సవం కార్యక్రమంలో హెచ్ఎం ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థులకు క్విజ్, ఆటల పోటీలు నిర్వహించారు . విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రామేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు. న్యాల్ కల్, మిర్జాపూర్ (బి), హద్నూర్, ఆయా ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థులు బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఆటల పోటీలు తిలకించారు. హెచ్ఎంలు ఎంఈఓ మారుతి రాథోడ్, పాండయ్య విద్యార్థులు ఉన్నారు.

పశు వైద్య శిబిరాలతోనే పశు సంపద అభివృద్ధి

- పశు వైద్యులు హర్షవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-జహీరాబాద్

ఝరసంగం మండల పరిధిలోని చిలమామిడీ గ్రామంలో పశు గణాభివృద్ధి సంస్థ , పశుసంవర్ధక శాఖ , డి డి.స . కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఝరసంగం మండల పశు వైద్యధికారి డా. హర్ష వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ లింగ నిర్ధారిత వీర్యం వల్ల ఆడ దూడలు పుట్టేలా చేసి పాడి రైతులు ఆదాయం పొందాలన్నారు. గోపాలమిత్ర సేవలు వినియోగించుకోవాలని సూచించారు. పశువులు రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్తగా టీకాలు చేసుకోవాలన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం పశు సంవర్తక శాస్త్రవేత్త డాక్టర్ కైలాష్ మాట్లాడుతూ పాల ఉత్పత్తి పెంచుకోవాలని మీ పాడి పశువులు అభివృద్ధి చెందాలి అందుకోసం పోషకాలు గల మేత దానా మినరల్ మిక్చర్ పశువులకు అందించాలి అని అన్నారు. ఈ శిబిరం లో గర్భకోశ చికిత్సలు సాధారణ చికిత్సలు కృత్రిమ గర్భధారణ, దూడలకు నట్టాల నివారణ చేసారు పాడి రైతులకు మినరల్ మిక్సర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది గోపాలమిత్ర సూపర్వైజర్ అర్జునయ్య, ఓ ఎస్ శివ కుమార్, కృష్ణ, విఏ రాములు, గోపాలమిత్రలు రమేష్, శ్రీకాంత్ శివకుమార్ అశోక్, శ్రీనివాస్ 80 మంది పాడి రైతులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీరు వృధా

నవతెలంగాణ-కంది



మండల కేంద్రంలోని కాశీపూర్ గ్రామ శివారులో మిషన్ భగీరథ నీరు సంవత్సరము నుంచి వృధాగా పోతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. బెంగళూరు బైపాస్ హైవే రోడ్డు పక్కన పైప్ లైన్ పగిలిపోవడంతో ప్రక్కనే ఉన్న పొలాల్లోకి నీరు చేరడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. నీరు పొలంలోని వస్తే పంటలు నష్టపోతామని అయ గ్రామల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

- గ్రంథాలయ చైర్మన్ గొల్ల అంజయ్య



నవతెలంగాణ-రాయికోడ్

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గొల్ల అంజయ్య అన్నారు. గురువా రం మండల కేంద్రమైన రాయికోడ్‌లోని ఆయన నివాసంలో హస్నాబాద్ గ్రామానికి చెందిన చిల్లపల్లి హనుమంతుకు రూ.17,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెకును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్, యూత్ అధ్యక్షులు ప్రభాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విట్టల్ మాజీ సర్పంచ్ విఠల్ నాయకులు మచ్చేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్యూమరేటర్లకు గ్రామస్తులు సహకరించాలి

నవతెలంగాణ-వట్ పల్లి



గ్రామాలలో కొనసాగుతున్న ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లకు గ్రామస్తులు సహకరించి అడిగిన సమాచారాన్ని వివరంగా తెలియపరచాలని ఎంపీడీవో శశి ప్రభ గ్రామస్తులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని అంబోజి బోగుడ తాండలో చేపట్టిన సమగ్ర సర్వేను పరిశీలించారు గ్రామస్తులను సమన్వయం చేసుకుంటూ సహనముతో ఇంటింటికి తిరుగుతూ సమగ్ర సర్వేను చేపట్టాలని ఎన్యూమరేటర్లకు ఆమె సూచించారు ఆమె వెంట ఎంపీఓ కాజా నసిరొద్దీన్, సూపర్వైజర్ పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు

సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహసిల్దార్ సరస్వతి

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేట మండల పరిధిలోని చందాపూర్ గ్రామ శివారులోని వెంకటేశ్వర కాటన్ మిల్లులో సీసీఐ కేంద్రాన్ని తహసీల్దార్ సరస్వతి గురువారం పరిశీలించారు. అదేవిధంగా సీసీఐ అధికారి వరప్రసాద్, మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్‌తో కలిసి పత్తి కొనుగోలు వివరాలను తెలుసుకున్నారు. ఇప్పటి వరకు 2500 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసినట్లు అధికారులు తెలిపారు. రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలులో పారదర్శకత పాటించాలని తహసిల్దార్ సరస్వతి అధికారులకు సూచించారు.

సీసీఐ కొనుగోలు కేంద్రాలకు మూడు రోజులు సెలవు

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట మండల పరిధిలోని సీసీఐ కొనుగోలు కేంద్రాలు మూడు రోజుల పాటు కొనుగోళ్లు ఆపేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం గురునానక్ జయంతి, శని, ఆదివారాలు కూడా సెలవు దినాలు కావడంతో వరుసగా మూడు రోజుల పాటు పత్తి కాంటాలు సాగవని పేర్కొన్నారు. రైతులు దీనిని దృష్టిలో పెట్టుకొని కొనుగోలు కేంద్రాల వద్ద పత్తిని తీసుకొచ్చి ఇబ్బందులకు గురికావద్దన్నారు. సోమవారం సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు యధావిధిగా కొనసాగుతుందని మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు.

కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సహకార వారోత్సవం

నవతెలంగాణ-సంగారెడ్డి



సహకార వారోత్సవం సందర్భంగా కాకతీయ కో-ఆపరేటివ్ బ్యాంక్ సంగారెడ్డి శాఖ ఆధ్వర్యంలో బ్యాంక్ మేనేజర్ జి. మొగులయ్య జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఖాతాదారులు, ఆర్ ఎం వివి గోపాల్, అసిస్టెంట్ మేనే జర్ జి మహేందర్, క్యాషియర్ రమ్య, బ్రాంచ్ సబ్ లావణ్య, వెంకయ్య, పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ జి.మొగులయ్య మాట్లాడుతూ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఈ నెలలో ముగిస్తాయని అన్నారు. కనీస డిపాజిట్ 5 లక్షలకు 10 శాతం వడ్డీ అవకాశం వినియోగించుకోవాలని తెలిపారు. బ్యాంకులో లాకర్ సౌకర్యం, లోన్ సౌకర్యం ఉందని తెలియజేశారు.

సమగ్ర సర్వే పనులు వేగవంతంగా చేయాలి

నవతెలంగాణ-మునిపల్లి



సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా గురువారం మండలం లోని ఇబ్రహీం పూర్‌లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి హరి నందన్‌రావు సందర్శించారు. సమ గ్ర సర్వే పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఆయన గురువారం నాడు మండలంలో సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ఆయా గ్రామంలో ప్రత్యేక అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలు సర్వే ఎన్యుమరేటర్లకు విధిగా ఆధార్ కార్డులు ,రేషన్ కార్డు, భూమికి సంబంధించిన ధరణి పా సు పుస్తకాలు అందించి సర్వేను విజయవంతం చేయాలని ఆయన కోరా రు.అనంతరం ఎన్యుమరేటర్లకు పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.

సీయం సహాయ నిధి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ నియోజ కవర్గంలోని వివిధ గ్రామాల బాధితులకు మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ సిఫార్సు తో మంజూరు అయిన చెక్కుల ను క్యాంపు కార్యాలయంలో భాదితులుకు అయా మండాలల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, మక్షుద్, రామలింగారెడ్డిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ కృషితో అవసరమైన సమయంలో అనేక కుటుంబాలకు ఆసరాగా సీఎం సహాయ నిధి నిలుస్తున్నదన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులు నర్సింహులు, రేహనబేగం, వందన మాణిక్, జగదీశ్వరీ, దేవాయ్య , రమాదేవి మూడు లక్షల మూప్పై వేల రూపాయలు విలువ గల చేక్కులు అందించారు ఈ సందర్భంగా వారు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తు తమకు ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మాజీ మంత్రి, జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మక్సుద్ , రామలింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

- తృటిలో తప్పిన పెను ప్రమాదం

నవతెలంగాణ- ఐడిఎ బొల్లారం



బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పోచమ్మ బస్తీలో షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం చోటుచేసు కుంది. స్థానికులు తెల్పిన వివరాలు ప్రకారం గురువా రం సాయంత్రం ఆరు గంటల సమయంలో పోచమ్మ బస్తీ లోని లింగంకు చెందిన ఇంటిలో కరుణాకర్ అద్దెకు ఉంటున్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంట్లోని గృహోపకరణాలు, సర్టిఫికెట్‌లు, బంగా రం తదితర వస్తువులు కాలి దగ్ధం అయ్యాయి. విషయం తెలుసుకున్న బొల్లారం ఎస్ ఐ దశరథ్ సంఘటనా స్థలాన్ని చేరుకుని మంటలు అదుపులోకి తెచ్చారు. ఆ సమయంలో పిల్లలు బయటికి వెళ్లడంతో పెను ప్రమాదం తప్పింది.

ఆహార అలవాట్లలో మార్పులు చేసుకోవాలి

- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మధుమేహ దినోత్సవ ర్యాలీ
- లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శులు అనంతరెడ్డి, ఆకుల రాంబాబు



నవతెలంగాణ-జోగిపేట

ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ జోగిపేట ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎస్ఆర్ఎం కళాశాల విద్యార్థులచే మధుమేహ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. స్థానిక కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ విగ్రహం, హనుమాన్ చౌరస్తా మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా క్లబ్బు జిల్లా కార్యదర్శులు డాక్టర్ కె. అనంతరెడ్డి, ఆకుల రాంబాబు మాట్లాడుతూ ప్రతి మనిషి రోజు నిత్యజీవితంలో ఉదయం నడక, యోగా చేయాలని తెలిపారు. ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ప్రజలకు ఈ వ్యాధిపై ముందు జాగ్రత్త చర్యలు అవసరమని తెలిపారు. క్లబ్బు పక్షాన ఉచిత మధుమేహ చికిత్సలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

ఉచిత మధుమేహ చికిత్స శిబిరం...

ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉచిత మధుమేహ చికిత్స శిబిరం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహించారు. పలువురికి టెస్టులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు అధ్యక్షులు అల్లే శ్రీకాంత్, కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, కోశాధికారి జి. సంతోష్, జిల్లా కార్యదర్శి ఎస్. జగన్ మోహన్ రెడ్డి, జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం. జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, జోన్ చైర్మన్ రామకృష్ణ, మాజీ అధ్యక్షులు ఎస్. సురేందర్ గౌడ్, సభ్యులు పి. సంతోష్, ఎం. రాజు, రవి శేఖర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు శివరాజ్, నాయకులు సతీష్, అబ్బాస్ అలీ, చోటు, తదితరులు పాల్గొన్నారు.

సర్వే గడువులోగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్



రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ఇంటింటి కుటుంబ సర్వే ఈనెల 18 తేదీ గడువులోగా పూర్తిచేయాలని ఎంపీడీవో రాజశేఖర్ ఎన్యూమరేటర్లకు సూచించారు. గురువారం మామిడిగి, హుసెల్లి , పలు గ్రామాల్లో ఎంపీడీవో సర్వే అధికారులతో సమావేశం చేశారు సర్వే ప్రక్రియపై పరిశీలించారు . నిత్యం ఎన్ని కుటుంబాలు నమోదు చేస్తున్నారో ఆరా తీశారు . సమగ్ర పూర్తి వివరాలు కుటుంబ నమోదులో తప్పులు నమోదు చేయకుండా చూసుకోవాలన్నారు . ఎంపీడీవో మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుంచి ఎంపీడీవో కార్యాలయంలో సమగ్ర వివరాలు ఆన్లైన్ నమోదు జరుగు తుందని తెలిపారు . ఎంపీఓ సురేష్, సర్వే అధికారులు చంద్రకళ, శ్రీనివాస్, గ్రామస్తులు చింతల్ జగన్నాథ్ రెడ్డి, తదితరులున్నారు .

పోచమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రభాకర్

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేట మండలంలో నిజాంపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలంతా ఐకమత్యంగా ఉండి దేవాలయాలను పునర్నిమించుకోవడం భక్తులకు ఆధ్యాత్మిక చింతన కలుగజేస్తుందన్నారు.ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు శాలువాతో సన్మాంచారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపిటిసి మాధవరెడ్డి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడిల సుధీర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగోల్ల ఆంజనేయులు, మాజీ సర్పంచులు కరుణాకర్, లక్ష్మారెడ్డి ,సొసైటీ డైరెక్టర్ విట్టల్ రెడ్డి, మండల నాయకులు కుమ్మరి నర్సింహులు, చిక్కుల మల్లేశం, తదితరు నాయకులు పాల్గొన్నారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

- జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ, అధ్వర్యంలో 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి. అంజయ్య గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వసుంధర, విశిష్ట అతిథి రిటైర్డ్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ మాణయ్య తో పాటు పాఠశాల విద్యార్థులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జవహర్ లాల్ నేహ్రు, రంగనాథన్, సరస్వతి చిత్రాలకు పూలమాలలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం పాఠశాల విద్యార్థులు ఒక్కొక్కరుగా ప్రసంగించారు, అనంతరం సంస్థ అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ నవంబర్ 14 యావత్ భారత దేశంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. చదువుకునేందుకు పరిమిత స్థాయిలో పత్రికలు, పుస్తకాలు అందుబాటులో ఉండేవన్నారు. ప్రస్తుతం భారతదేశం అన్ని రంగాల్లో ముందుకుపోతున్న వేళ విద్యను అందిపుచ్చుకోవాలన్నారు. నారాయణఖేడ్ గ్రంథాలయం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చదువుకుని ఏంతో మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని ప్రశంషించారు. మున్ముందు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. కార్యదర్శి మాట్లాడుతూ గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయి, బాల్యం నుండే పుస్తక పఠనం అలవర్చుకోవాలని జ్ఞాన సముపార్జన చేసుకోవాలి, మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రోజు వారి కార్యక్రమాలు ఉంటాయి అని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ గ్రంథపాలకులు ఆర్.శ్రీనివాస్, సిబ్బంది పాల్గోన్నారు.

సర్వే పేరుతో వ్యక్తిగత, రాజకీయ వివరాలు అడగడమెందుకు

- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం

నవతెలంగాణ-జహీరాబాద్



బీసీ కుల గణన పేరుతో కుటుంబాల వ్యక్తిగత వివరాలను సేకరించడం హేయమైనా చర్య అని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై నరోత్తం అన్నారు. గురువారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణన చేస్తామంటే బీసీలు అందరు సంతోషించాన్నారు. ప్రతి దాంట్లో బీసీలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు దక్కుతాయని ఆశపడ్డారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎదో కపట ఆలోచనతో వారి వ్యక్తిగత, రాజకీయ వివరాలు సేకరించడం వెనుక ఎదో కుట్ర దాగి ఉందన్నారు. ప్రజల వ్యక్తి గత వివరాలతో పని ఏముంది..? కుల గణనకు వ్యక్తిగత వివరాల సేకరణకు ఏమైనా సంబంధం ఉందా? అన్ని ప్రశ్నించారు. ప్రజల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడం రాష్ట్ర ప్రభుత్వపు దుర్మార్గపు చర్య అన్నారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 21కి భంగం కలిగించడమే అవుతుందన్నారు. రాష్ట్రం లో అత్యధిక జనాభా ఉన్న బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గంలో ఎంతమందికి చోటు కల్పించిందో చెప్పాలని నిలదీశారు. బీసీలపై ప్రేమతో చేస్తున్న సర్వే కాదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి

- ప్రభుత్వ నిబంధనలకు లోబడి సేవలు అందించాలి
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-పటాన్ చెరు

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్న ఆర్ఎంపి, పిఎంపి వైద్యుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఆర్ఎంపి, పిఎంపిలు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో జిల్లా వైద్యాధికారులు తనిఖీలు చేసి పలు ఆర్.ఎం.పి, పి.ఎం.పి క్లినిక్‌లను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వ నిబంధనలకు లోబడి మాత్రమే పనిచేయాలని వారికి సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రిస్క్రిప్షన్లు, పరీక్షలు నిర్వహించకూడదని తెలిపారు. ప్రభుత్వంతో చర్చించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం జిల్లా వైద్యాధికారిణి గాయత్రీ దేవితో మాట్లాడి భవిష్యత్తులో ఆర్ఎంపి, పిఎంపి లు నిబంధనలకు విరుద్ధంగా పనిచేయకుండా చూస్తామని తెలిపారు. నిబంధనలో ఉల్లంగించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఆర్ఎంపి, పిఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని మంత్రికి వినతి

నవతెలంగాణ- జహీరాబాద్



గత రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా 2014 నుండి ఖాళీగా ఉన్న 666 ఉర్దూ బ్యాక్లాగ్ పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని ట్రైన్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వినతి పత్రాన్ని ఇచ్చారు. గురువారం జహీరాబాద్ వచ్చిన మంత్రి కోమటిరెడ్డి కి భారీ సంఖ్యలో మైనారిటీ మహిళా విద్యార్థి నీలు వచ్చి తమ వివరంగాన్ని అందించి గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయకుండా చట్టానికి విరుద్ధంగా వ్యవహరించిందని అన్నారు ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు మూడు సంవత్సరాలు ఖాళీగా ఉంటే వాటిని తక్షణమే భర్తీ చేయాలన్న జీవోను సైతం పరిగనిలోకి తీసుకోకుండా భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఎన్నో పాఠశాలల్లో ఉర్దూ ఉపాధ్యాయులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారని అన్నారు తక్షణమే ఈ పోస్టుల నుండి భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. విషయమై మంత్రి సానుకూలంగా స్పందించి గతంలో కూడా తమ కాంగ్రెస్ ప్రభుత్వమే భర్తీ చేసింది జీవులను కూడా ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ విషయమై తాము ముఖ్యమంత్రితో చర్చిస్తానని మంత్రి హామీ ఇచ్చారని ట్రైన్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు అబ్దుల్ ఆఫీస్, ఆసిఫ్, రియాజ్, నాయకులు జుబేర్ అత్తర్ గౌరీ బర్కత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

- ఎస్‌బీఐ మేనేజర్ నాగేందర్



నవతెలంగాణ-సదాశివపేట

విద్యార్థులు బ్యాంకు పట్ల అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలని ఎస్‌బీఐ మేనేజర్ నాగేందర్ తెలిపారు. మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామంలో జెడ్పీహెచ్ఎస్‌లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పైలా ఉడాన్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు గొడుగులు, ఉచిత ఎస్‌బీఐ అకౌంట్లు అందచేశారు. ఈ సందర్భంగా నాగేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సమాజానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీలు చెప్పమంటే చెప్పకూడదని తెలిపారు. విద్యార్థి దశ నుంచి పొదుపును అలవాటు చేసుకుని బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు జమ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈఓ శంకర్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ కూడా ఉచిత అకౌంట్ ఓపెన్ చేయడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఉచిత అకౌంట్లు, విద్యార్థులందరికీ గొడుగులు అందజేసిన ఎస్బిఐ మేనేజర్‌కు, బృందానికి పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ కమిటీ చైర్మన్ అమృతమ్మ, బీడీఎం విన్సెంట్, సదాశివపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బింబాదర్ చారి, వెంకటేశం, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములో ప్రైవేటు రోడ్డు పనులు

- అడ్డుకున్న గ్రామస్తులు



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో గల ఒక వెయ్యి రెండు సర్వేనెంబర్ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపం నుంచి ప్రభుత్వం భూమిలో ప్రైవేట్ వ్యక్తులు 100 ఫీట్ల రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారని ఆగ్రహిస్తూ గ్రామస్తులు గురువారం అడ్డుకున్నారు. ఈ మేరకు స్థానిక నేతలు వంగేటి ప్రతాపరెడ్డి, లక్కి రెడ్డి గారి నరసింహారెడ్డి, బు రెడ్డి గారి రాజేందర్ రెడ్డి, దోమడుగు రమేష్, పలువురు గ్రామస్తులు సదురు ప్రాంతానికి చేరుకొని పరిస్థితిని వాకబు చేశారు. ప్రభుత్వ భూమిలో ప్రైవేట్ వ్యక్తులు రోడ్డు పనులు చేపడితే ఎవరి వెంచర్ల కోసం మరెవరి వ్యాపారాల కోసమో ఇలాంటి చర్యలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే గ్రామం నుంచి హైస్కూల్ ను రెండు కిలోమీటర్ల దూరంలో నిర్మించి విద్యార్థులను ఇబ్బందుల పాలు చేసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ విషయమై అధికారులు దృష్టి సారించాలని ప్రభుత్వ భూముల్లో ప్రైవేట్ వ్యక్తులు రోడ్డు కోసం చేపట్టే పనులు జరగకూడదని అధికారులకు విజ్ఞప్తి చేశారు. మొండిగా పనులు చేపట్టినట్లయితే అక్కడే టెంట్లు వేసుకుని నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాజు, శంకరయ్య, లక్ష్మణ్, గోకర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మామిడిగిలో మండల అధికారులకు సన్మానం

నవతెలంగాణ-న్యాల్ కల్



మామిడిగి గ్రామపంచాయతీలో నూతన ఎంపీడీవో బాధ్యతలు చేపట్టి గ్రామానికి విచ్చేయడంతో ఎంపీడీవో రాజశేఖర్ కు గ్రామస్తులు పలువురు నాయకులు శాలువాతో సన్మానించారు మామిడిగి గ్రామ అభివృద్ధికి మండల అధికారులు సహకరించాలని గ్రామస్తులు కోరారు . గ్రామ సమస్యలు అందరి సమన్వయంతో పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీడీవో రాజశేఖర్ గ్రామస్తులకు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సురేష్, పంచాయతీ సెక్రెటరీ గౌసోద్దీన్, గ్రామ నాయకులు చింతల్ జగన్నాథ్ రెడ్డి, సంజీవరెడ్డి, శంకర్ గౌడ్, నర్సారెడ్డి, తాజోద్దీన్, తదితరులున్నారు .

ముగిసిన జోనల్ క్రీడలు



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ మండలం జూకల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నాలుగు రోజులపాటు కొనసాగుతున్న జోనల్ స్పోర్ట్స్ గురువారం ముగిసింది. ఈ సందర్భంగా జోనల్ ప్రాంతంలో జిల్లాల పరిధి నుండి క్రీడాకారులు తరలివచ్చి ఆయా క్రీడలలో పాల్గొని తమ సత్తాను చాటారు. చివరి రోజు ముఖ్యఅతిథిగా ఆర్డిఓ అశోక చక్రవర్తి, డిఎస్పి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యార్థులు అద్భుతంగా క్రీడాలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని అలా నిర్వహించడం అభినందనీయమని అన్నారు క్రీడలలో జాతీయ స్థాయిలలో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లింగారెడ్డి పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు వార్షిక ఫీజు చెల్లింపు

నవతెలంగాణ-మనూర్



హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో (హైదరాబాద్) గురువారం మనూర్ పరిధిలోని ఎల్గోయి, షెల్గిరా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 32 మంది విద్యార్థినీ, విద్యార్థులకు దాతల సహకారంతో రూ.4000 వార్షిక పరీక్ష ఫీజును దాత ఉష అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ విద్యుత్ శాఖ సహకారంతో వార్షిక ఫీజును చెల్లించినట్టు ట్రస్ట్ మూడే రవి నాయక్ తెలిపారు. మారుమూల గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మార్చిలో జరగబోయే వార్షిక పరీక్ష ఫీజును దాత ఉష ఒక సామాజిక బాధ్యతగా గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకి వార్షిక పరీక్ష ఫీజు చెల్లిస్తున్నందుకు ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రుల తరపున దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమావత్ దేవి సింగ్, ఉపాధ్యా యులు సామ్య నాయక్, సంగ్రామ్, విజయ్ కుమార్, భరత్, నరసింహారెడ్డి, రాజశేఖర్ రాఘవేంద్ర, దేవి సింగ్, కాశీ రాం, అనిత, స్వప్న, శివలింగ ములు పాల్గొన్నారు.

మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



నవ తెలంగాణా-హత్నూర

మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 16న సంగారెడ్డిలోని పీఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించ తలపెట్టిన మాలల ఆత్మీయ సమ్మేళనాకి ఎమ్మెల్యేలు వివేక్, ఆర్ కె నాగరాజ్, అంబేద్కర్ వాదులు రేంజర్ల రాజేష్, మందల భాస్కర్, లు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నందున మండలంలో ఉన్నటువంటి అంబేద్కర్ వాదులు కార్మికులు కర్షకులు ప్రతి మాల కుల ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో హాజరై మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ, ప్రభు, పాలంచ సుధాకర్, నర్సింలు, అమృత్ రావు, మహిపాల్, లక్ష్మీనారాయణ, వీరస్వామి, మాణిక్యం, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు



నవతెలంగాణ-వెల్దుర్తి

జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా మండల పరిధిలో చేరిలా గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ దేవలత గురువారం అంగన్వాడికి వచ్చే చిన్నారులతో వినూత్న సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నెహ్రూ ఫోటోకు పూలమాలవేసి స్వీట్లు పంచి పెట్టుకున్నారు. చాచా నెహ్రూ మా చాచా నెహ్రూ అంటూ పాట పాడుతూ ఆటపాటల ద్వారా సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. చిట్టి చిట్టి చేతుల చప్పట్లతో అంగన్వాడి కేంద్రం మారుమోగింది. చాక్లెట్లు పంచి పెట్టుకున్నారు. అంగన్వాడి కేంద్రంలో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. చిన్నారుల తల్లిదండ్రులకు తమ పిల్లల వచ్చిరాని చిట్టి మాటలు చూసి సంబరపడిపోయారు. ఆయమ్మ శ్రీజ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ప్రత్యేక అధికారి



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని జిల్లా ప్రత్యేక అధికారి గోవిందు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంటలు చాలా రుచికరంగా ఉన్నాయని ఎప్పటికీ ఈ విధంగానే వంటలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలని రుచికరమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రాజిరెడ్డి, మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి, ఏపీవో ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రౌండ్ బేస్ లర్నింగ్ ప్రారంభం

- బాలల దినోత్సవ రోజున మెదక్ జిల్లాలో ప్రతిష్టాత్మకంగా అమలు
- ఉపాధ్యాయుడిగా మారిన కలెక్టర్
- గ్రౌండ్ బేస్ లర్నింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-మెదక్ టౌన్

జిల్లాలో అన్ని ఉన్నత పాఠశాలలో గ్రౌండ్‌బేస్ లర్నింగ్ విధానాన్ని ప్రారంభించేలా పగడ్బందీగా ప్రణాళికలు తయారు చేయాలని విద్యాధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. గురువారం తెలంగాణ గురుకుల బాలికల కళాశాల, పాఠశాలలో గ్రౌండ్ బేస్ లర్నింగ్ విధానాన్ని సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డితో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గురుకుల కళాశాలలో 9వ తరగతి విద్యార్థినిలకు భౌతిక శాస్త్రంలోని దూరం- స్థానభ్రంశం, వడి-వేగం అనే అంశం పై ఉపాధ్యాయుడిగా మారి వారికి అర్థమయ్యే రీతిలో బాలికలకు బోధించారు. అనంతరం ప్రశ్నలతో వారి సామర్థ్యాలను పరీక్షించి వారిని అభినందించారు. విద్యార్థినీ, విద్యార్థులు చదువులలో బట్టి విధానాన్ని పక్కన పెట్టి మన శాస్త్రవేత్తలు కనుగొన్న చక్కటి సూత్రాలతో అర్థం చేసుకొని సులభతరంగా విద్యను అభ్యసించాలని తద్వారా ఉన్నత శిఖరాల అధిరోహించవచ్చని చెప్పారు. త్వరలో జిల్లాలో ఉన్న సైన్స్, గణిత ఉపాధ్యాయులకు గ్రౌండ్ బేస్ లర్నింగ్‌పై ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. వీరు శిక్షణ పొందిన అనంతరం అన్ని ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని అమలు చేసినట్లయితే విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరిచి భవిష్యత్తుకు పునాదులుగా వేసిన వాళ్లమవుతామని కలెక్టర్ వెల్లడించారు. అనంతరం అగస్త్య ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న సైన్స్ మేళాను సందర్శించి నిర్వాహకులను అభినందించారు. ఈ సైన్స్ మేళాలో విద్యార్థులు స్వయంగా సరికొత్త ప్రయోగం తయారు చేసే విధంగా వారిని ప్రోత్సహించే దిశగా వారికి అవగాహన కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. ఎంఈఓ నీలకంఠం, రిసోర్స్ పర్సన్ ప్రభు, స్థానిక పాఠ శాల ప్రిన్సిపల్ తారా సింగ్, సంబంధిత ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు











నవతెలంగాణ-మనోహరాబాద్

విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లోనూ ముందుం డాలని మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణు కుమార్‌లు సూచించారు. గురువారం బాలల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థు లకు పలు క్రీడా సామాగ్రిని అందజేశారు. గౌతజిగూడ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీను బాబు ఆధ్వర్యంలో ఇదే స్కూల్లో పనిచేసిన సంధ్యారాణి టీచర్ బదిలీపై వెళ్లగా విద్యార్థులకు ప్లేట్లు అందజేశారు. అదేవిధంగా గౌతోజిగూడ గ్రామ యువత ఆటల్లో ముందుండాలని పి.కిషన్‌రావు క్రికెట్ కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని ప్రతి ఒక్క విద్యార్థి మంచిగా చదువుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. అలాగే ఆటల్లోనూ రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గురివి నాయుడు, అంగన్వాడీ టీచర్ కవిత, వార్డు సభ్యులు ఏఎంసి చైర్మన్ స్వరూప, సి ఎ అశ్విని, నాయకులు మాజీ విద్యా కమిటీ చైర్మన్ తలారి నర్సింలు, నాయకులు సత్యనారాయణ, నాగరాజు, గణేష్, సంజీవ ఆనంద్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణంలో ఐడియల్ హైస్కూల్లో మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ (టిఎస్ఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు జంపాల రాజేష్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భీమరి సాయి సమర్, పాఠశాల ప్రిన్సిపల్ రజిని, భాస్కర్, గణేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్

బాలల దినోత్సవం సందర్భంగా ఎంపీపీఎస్ అల్లాపూర్ పాఠశాలలో జి.ఎం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. అల్లాపూర్ పాఠశాలలోని విద్యార్థులు ఆనందంగా గడిపేలా క్రీడలు నిర్వహించి జి.యం.ఆర్ పోచంపల్లి ఎక్స్ ప్రెస్ వేస్ మేనేజర్ వెంకటరమణ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే విద్య ఎంతో ఉపయోగపడు తుందన్నారు. జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జీవితంలో బాల్యం మళ్ళీ తిరిగిరా దని, కాబట్టి పిల్లలు అన్ని రకాల ఆటలు ఆడుతూ ఆనందం గా చదవాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం జీఎం ఆర్ ప్రతినిధులను సన్మానించారు. ఈ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సంధ్య రాణి, ఉపాధ్యాయ బృందం పద్మావతి, జయంతి, వాలంటీర్లు మాధవి, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యా యురాలు జ్ఞానమాలను విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ నెహ్రూ పుట్టినరోజును బాలల దినోత్సవంగా నిర్వహి స్తారన్నారు. నెహ్రూకు చిన్నపిల్లలు అంటే చాలా ఇష్టమని, అందుకే ఆయన పుట్టినరోజును చిల్డ్రన్స్ డేగా నిర్వహించు కోవడం జరుగుతుందన్నారు.

నవతెలంగాణ-మనూరు

మనూరు మండలంలోని షెల్గిరా ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, రాజేష్ కుమార్, ఉపాధ్యాయులు వీరయ్య, నర్సింలు, రాములు, విట్టల్ ప్రశాంతి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

భారత మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి బాలల దినోత్సవ సందర్భంగా ఘనంగా నిర్వహిం చారు. గురువారం మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

పెద్ద శంకరంపేటతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో గురువారం బాల ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు పలు క్రీడా పోటీలు నిర్వహించారు. సంస్కార్ విద్యాలయంలో విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన వాలీబాల్, కబడ్డీ, ఖోఖో తదితర ఆటలు ఆడించడంతో పాటు గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

నవతెలంగాణ-పాపన్నపేట

జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా బాలల దినోత్సవం ఘనంగా జరుపుకుంటామని శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ గుప్తా అన్నారు. గురువారం ఆయన జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీవిద్య పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై విద్యార్థిని విద్యార్థులు, వెస్టన్, ఫోక్ సాంగ్స్, మాస్ సాంగ్స్, హిప్పప్ సాంగ్స్‌పై చిన్నారులు చేసిన డ్యాన్సులు అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. తెలంగా ణలో బోనాలకు ఎంత ప్రాధాన్యత ఉంటుందో విద్యార్థులు బోనాలు పోతరాజుల విన్యాసాలు అమ్మవార్ల వేషధారణతో, శివసతుల శిగాలు ఊగుతూ ఉన్న డాన్స్ చూసి పేరెంట్స్ చూసి విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థు ల అభ్యున్నతి కోసం తల్లిదండ్రులు ఇంటి వద్ద ఏలా కృషి చేయాలో ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ నిట్టలాక్ష్మప్ప, సుమన్, ఉపాధ్యాయులు వసుంధర, ఇందిరా, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో బాలల దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో స్పోర్ట్స్ మీట్స్ పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణారావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పలు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. విద్యారంగంలో ప్రతిభ కనబరిచిన ఎఫ్ఏ,ఎస్ఏ, ఓటి, సిఓటి, ఒలంపియాడ్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారావు, డీఎం అశోక్, ఇంచార్జ్ రాజేష్, తదితరులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రవి, శ్రీ చైతన్య టెక్నో స్కూల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ 3 పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి

- ఆర్డీవో జయచంద్రారెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పట్టణంలో గ్రూప్ 3 పరీక్షకు సంబంధించి ఏర్పాటు చేసిన రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాట్లు పూర్తి చేశారని ఆర్డీవో జయచంద్రారెడ్డి తెలిపారు. నవంబర్ 17,18 (ఆది,సోమవారం)లలో పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఒక్కొక్క సెంటర్లో 288 మంది పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పట్టణంలో సెక్షన్ 163ను విదించడం జరిగిందన్నారు. పరీక్షా సమయంలో అన్ని జిరాక్స్ సెంటర్లు మూసి వేయాలని ఆయన తెలిపారు. ఒక నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులను లోనికీ అనుమతించరని, ఈ విషయాన్ని అభ్యర్థులు గమనించాలని ఆయన సూచించారు. తహసీల్దార్‌ను ఫ్లయింగ్ స్క్వాడ్‌గా, డిప్యూటీ తహశీల్దార్ మన్నె ప్రభుదాస్‌ను జాయింట్ రూట్ ఆఫీసర్‌గా కలెక్టర్ నియమించారని ఆర్డీవో జయచంద్రారెడ్డి తెలిపారు.

ఇంటింటి సర్వేను పరిశీలించిన డీపీఓ



నవతెలంగాణ-మనోహరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య సూచించారు. గురువారం ఉదయం 10 గంటలకు మనోహరబాద్ మండలంలోని లింగారెడ్డి పేట్, పాలట, పోతారం, మనోహరాబాద్, ముప్పిరెడ్డి పల్లి గ్రామ పంచాయతీలలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా జరుగుతున్న "సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే"ను ఆకస్మికంగా జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. సర్వేలో పూర్తి సమాచారాన్ని సేకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మీ నరసింహులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తులుర్ మిల్లులో విజిలెన్స్ అధికారుల తనిఖీ



నవతెలంగాణ -పెద్దశంకరంపేట

మండలంలోని ఉత్తులూరు వద్ద ఉన్న సప్తగిరి రైస్‌మిల్లులో రాష్ట్ర విజిలెన్స్ అధికారుల బృందం తనిఖీలు చేశారు. వీరోజీపల్లి తండాకు చెందిన ఓ వ్యక్తి మిల్లు నిర్వహకులు ధాన్యం సకాలంలో తీసుకోవడం లేదని, అదనంగా బస్తాకు నాలుగు కిలోలు జోకుతున్నారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిల్లులో విచారణ చేపట్టారు. వీరోజీపల్లితో పాటు పరిసర గ్రామాల రైతులను విచారించి మిల్లులో తీసుకుంటున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని తేమ లేకుండా తీసుకురావాలని మిల్లు వ్యాపారులు సూచిస్తున్నారని కొంత ధాన్యం తేను ఉన్నా తీకుంటున్నారని రైతులు అధికారులకు తెలిపారు. ఫిర్యాదు ఇచ్చిన వ్యక్తికి అసలు భూమే లేదని నకిలీ ఫిర్యాదు చేశాడని గుర్తించిన అధికారులు అతనిపై మిల్లు నిర్వహకులు, రైతుల ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేయాలని స్థానిక ఎస్సై శంకర్‌కు విజిలెన్స్ అధికారులు సూచించారు. ఈ తనిఖీలో అడిషనల్ ఎస్పీలు ద్రోణాచార్యులు , శ్రీదర్‌రెడ్డి, తహసీల్దార్, ప్రభాకర్, ఎస్సైలు వెంకటేశ్వర్లు, సాంబశివరావు, ఏఎస్ఓ సుదర్శన్ రెడ్డిలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నెహ్రూ జయంతి



నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో జవహర్ లాల్ నెహ్రూ 135 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ హఫీజ్ మోల్ సాబ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రవి, ఎస్టీ సెల్ మెదక్ టౌన్ ప్రెసిడెంట్ దేవి సింగ్, ఎండి అమీరుద్దీన్ మెదక్ టౌన్ వైస్ ప్రెసిడెంట్, రమేష్, మెదక్ పట్టణ జనరల్ సెక్రటరీ ప్రవీణ్, మైనారిటీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ముజంమిల్, అశోక్ రెడ్డి, మాజీ నాగపూర్ సర్పంచ్ అక్బర్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన గురుకుల క్రీడలు

- ఆటల్లో సత్తా చూపించిన బాలికలు



నవతెలంగాణ-మెదక్ టౌన్

నాలుగు రోజుల పాటు మెదక్ లోని తెలంగాణ సాంఘిక సం క్షేమ గురుకుల పాఠశాలలో నిర్వ హించిన బాలికల క్రీడల పోటీలు గురువారం ముగిశాయి. సుమారు 13 పాఠశాలల విద్యార్థులు ఈ ఆటల పోటీలలో పాల్గొన్నారు. అలుగునూరు, బద్దెనపల్లి, చిన్న బోనాల, చింతకుంట, చొప్పదండి ఇల్లంతకుంట హుజూరాబాద్ కొల్చారం మెదక్ నర్మల, రామాయంపేట, తూప్రాన్, వేములవాడ విద్యార్థులు వివిధ స్థానాల్లో బహుమతులను అందుకున్నారు. , కళాశాల ప్రిన్సిపల్ సువర్ణ లత, లైబ్రరీ చైర్మన్ సుహాసిని రెడ్డిలు బహుమతులు అందజేశారు.

వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన తాజా మాజీ ఉపస ర్పంచ్ గెల్లు రాజ్యం, లక్ష్మిల కుమార్తె మహేశ్వరి వివాహానికి మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా ఇన్చార్జ్ కంఠ రెడ్డి తిరుపతిరెడ్డిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట పిఏసిఎస్ చైర్మన్ బాదే చంద్రం, అందే కొండల్ రెడ్డి, సంగ్ స్వామి, పుట్టి యాద గిరి, సుధాకర్ రెడ్డి, సంపత్ , మావురం రాజు, చల్మేటి నాగరాజు, నస్కల్ నగేష్, మోహన్ రెడ్డి, రాములు గౌడ్, బాజా తిరుమల్, పంపరి నగేష్, పాల్గొన్నారు.


వీరభద్ర ఆలయంలో కార్తీక మాసం పూజలు



నవతెలంగాణ-కొల్చారం

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని మండల కేంద్రం కొల్చారంలోని వీరభద్ర ఆలయంలో శుక్రవారం ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి సంగప్ప తెలిపారు. అలాగే సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు రుద్రాభిషేకం, ఆకాశదీపం దీపారాధన వంటి కార్యక్రమాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కార్తీక మాసం పూజలు



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

కార్తీక మాసాన్ని పురస్కరించుకొని పెద్దశంకరంపేట పట్టణంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో గురువారం మహిళలు ఉసిరి, తులసి చెట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉసిరి, తులసి చెట్ల వద్ద వత్తుల హెూమం నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి చెట్ల వద్ద పూలతో ప్రత్యేక అలంకరణ చేసి వేద బ్రాహ్మణ పండితులతో పూజలు చేశారు. పూజల అనంతరం ఎల్లమ్మ ఆలయంలో ఓడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకొని అక్కడే వన భోజనాలు నిర్వహించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డైరెక్టర్



నవతెలంగాణ-టేక్మాల్

సొసైటీ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలని సొసైటీ డైరెక్టర్ నాయి కోటి శ్రీరాములు పేర్కొన్నారు. మండలంలోని కాద్లూర్ సొసైటీ డైరెక్టర్ నాయి కోటి శ్రీరాములు ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఈఓ లక్ష్మి, శివ, సర్పంచ్ యాదయ్యలు రైతుల సమక్షంలో లాంఛనంగా ప్రారంభిం చారు. అనంతరం ధాన్యాన్ని తూకం చేసి కొనుగోళ్లు ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తున్నందున కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం కూడా విక్రయించాలన్నారు. అధికారులు ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని కోరారు. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందనే లక్ష్యంతో చర్యలు తీసుకుంటూ వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.500ల బోనస్ వర్తించే విధంగా చూడాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కాద్లూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయికోటి లక్ష్మీనారాయణ. గంగి రాజేందర్, బక్క సిద్దు, దుర్గా గౌడ్, రైతు సంఘం అధ్యక్షులు యాదయ్య, నాయి కోటి శ్యామయ్య, టేక్మాల్ అంజయ్య, మాజీ వార్డ్ మెంబర్, శ్రీనివాస్, విశ్వేశ్వర్ చారి, శ్రీనివాస్ గౌడ్, సిహెచ్ మల్లేశం, నర్సింలు, ఎల్లప్ప, పోచ భాగయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

- జెడ్పీ సీఈవో ఎల్లయ్య



నవతెలంగాణ-వెల్దుర్తి

రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో బార్దాన్ టాపర్లు లారీల కొరత లేకుండా అన్ని సౌకర్యాలు రైతులకు కల్పించడం జరిగిందని జెడ్పీసీఈవో ఎల్లయ్య తెలిపారు. గురువారం మండల పరిధి మానేపల్లి గ్రామంలో పీఏసీఎస్ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. తూకం వేసిన వెంటనే లారీల ద్వారా రైస్ మిల్లులకు పంపియాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకు లకు సూచనలు చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా టాపర్లు సుత్తిలి బార్దాన్ అందుబాటులో ఉంచా లని అన్నారు. రైతులకు తాగునీటి సౌకర్యాన్ని కూడా కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రాన్ని తీసుకువచ్చిన అందరి వడ్లను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఆందోళన గురికాకుండా నిశ్చితంగా ఉండాలని సూచించారు. ఈయన వెంట ఎంపీడీవో ఉమాదేవి పంచాయతీ సెక్రెటరీ సురేందర్ రెడ్డి ఉన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలపై సమీక్ష సమావేశం



నవతెలంగాణ-నిజాంపేట: మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సంస్థగత ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహిం చారు. మండలంలో అధ్యక్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్, పంజా విజయ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మహంకాళి నరేష్, ఆకుల రమేష్ , చింతల శేఖర్, మండల ఉపాధ్యక్షులు సీద్దరాం రెడ్డి, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి మృతి



నవతెలంగాణ-టేక్మాల్: అప్పుల బాధతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో గురువారం ఉదయం 9.30 గంటలకు చోటు చేసుకుంది. మృతుని భార్య కొత్తపల్లి లక్ష్మి, ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పోలీసులు, మృతుని కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గొల్లగూడెం గ్రామానికి చెందిన సత్యనారాయణ టేక్మాల్‌లోని ఓ కిరాణం షాపులో దినసరి కూలిగా పనిచేస్తుండే వాడు. పనులు ముగించుకొని సాయంత్రం ఇంటికి వచ్చిన తర్వాత తరచుగా భార్య లక్ష్మితో అప్పుల బాధలు ఎక్కువయ్యాయని అప్పులు తీరే మార్గం లేదని చెబుతూ బాధపడేవాడు. రోజు లాగే కిరాణం షాపులో పని నిమిత్తం వెళ్లాడని తాము పొలం పనులకు వెళ్లాడు. అతని చిన్న కొడుకు ఫోన్ చేసి ఇంట్లో ఉరి వేసుకొని చనిపోయాడని చెప్పారు. ఇంటికి వెళ్లి చూడగా ఇంట్లో ఉరి వేసుకొని భర్త చనిపోయిన దృశ్యాన్ని చూసి చుట్టుపక్కల వారి సహాయంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్పుల బాధతోనే సత్యనారాయణ మృతి చెందాడని మృతుని భార్య లక్ష్మి తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

కుల గణనకు ప్రజలు సహకరిస్తున్నారు



నవతెలంగాణ-టేక్మాల్

ఇంటింటా సర్వేలో భాగంగా టేక్మాల్ మండలం వెంకటాపురం గ్రామం లో గురువారం ఉపాధ్యాయులు బృందం కల్లేటి సంగమేశ్వర్ సర్వే నిర్వహించారు. ప్రజలకు అన్ని ప్రశ్నలు చెప్పడానికి సమయం పడుతుందని సర్వేకు అన్ని ఆధారాలు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, వాటిని జిరాక్స్‌లతో సహా సిబ్బందికి చూపిస్తున్నారని కొంతమంది కొన్నిచోట్ల తికమక ప్రశ్నలు మమ్మల్ని అడుగుతున్నారని చెప్పారు. ప్రభుత్వం సర్వే నిర్వహిస్తుందని భవిష్యత్తులో సంక్షేమ పథకాలు రావాలి అంటే సర్వేకు వచ్చిన అధికారులకు సహకరించాలని ఉపాధ్యాయుడు సంగమేశ్వర సూచించారు. వచ్చిన అధికారులకు పక్కా సమాచారాన్ని అందించాలని తప్పుడు సమాచారం ఇస్తే మీకే నష్టం వాటిల్లుతుందని ప్రజలకు నచ్చజెప్పే ప్రయత్నం ఓపికతో వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే లోపు సమయం వృధా అవుతుందన్నారు. ఓపికతో సమాధానం చెబితే సర్వేకు సహకరిస్తున్నారు.

నేటి బాలలే రేపటి భావి భారత నిర్దేశకులు





- ఆటపాటలతో అలరించిన కృష్ణవేణి పాఠశాలల విద్యార్థులు
- కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు
- కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ అచ్చే నాగరాజు

నవతెలంగాణ-పటాన్‌చెరు

నేటి బాలలే రేపటి భావిభారత నిర్దేశకులని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ అచ్చే నాగరాజు అన్నారు. బాలల దినోత్సవం పురస్కరిం చుకొని గురువారం పట్టణంలోని సీతారామపురం, శాంతినగర్ కాలనీలోని కృష్ణవేణి టాలెంట్ పాఠశా లల్లో విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ, బ్యాడ్మింటన్ వంటి క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతు లను అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యతను వెలికి తీసి వారి బంగారు భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తు, లక్ష్యం వైపు నడిపించేలా విద్యార్థులను తీర్చిదిద్దడమే కృష్ణవేణి టాలెంట్ పాఠశాలల లక్ష్యమని పేర్కొన్నారు. గమ్యం అనేది ఒక అవకాశం కాదని ఎన్నుకోవలసిన లక్ష్యం అని వివరించారు. ముఖ్యంగా గ్రామీణ విద్యార్థులకు చదువులో మెలుకు వలు నేర్పుతూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చక్కటి చదువును అందజేస్తున్నామన్నారు. రోజువా రీగా విద్యార్థులకు చదువుపై శ్రద్ధ పెరగడానికి కావడానికి చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నామని సూచించారు. చదువుతోపాటు లైఫ్ స్కిల్స్ అందిస్తు న్నట్లు చెప్పారు. మంచి గ్రామర్‌తో ఇంగ్లీష్‌లో సీఎల్డీపి ప్రోగ్రాం చేపడతామని చెప్పారు. 6 నుంచి 10 వరకు విద్యార్థులకు ఐఐటి, మెడికల్ ఎంట్రన్స్‌పైన ఫోకస్ పెట్టడం జరుగుతుందని తెలిపారు. సెంట్రల్ కార్యాలయం నుంచి టీచర్లకు ఎప్పటికప్పుడు పలు సూచనలు అందజేయడం జరుగుతుందని తెలిపా రు. పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో సామాన్య మధ్యతరగతి పిల్లలే ఉంటారని, వారిని దృష్టిలో ఉంచుకొని మెరుగైన విద్యను అందిస్తూ విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసే విధంగా ప్రత్యేక కృషి జరుగుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో అలరించా రు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు వేణుగోపాల్ రెడ్డి, రాజేష్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

నవతెలంగాణ
సిద్దిపేట
4
శుక్రవారం | 15 నవంబర్ 2024 | www.navatelangana.com

సీపీఐ(ఎం) మండల మహాసభను జయప్రదం చేయండి

-మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల కేంద్రంలోని ఈడెన్ గార్డెన్‌లో రేపు (శనివారం) జరిగే సీపీఐ(ఎం)చేర్యాల మండల మహాసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి వెంకట మావో పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ముస్త్యాల గ్రామంలో గురువారం గ్రామ పార్టీ కార్యకర్తలతో కలిసి వెంకట మావో మాట్లాడుతూ నేడు మండలంలో రైతు, కార్మిక, సాధారణ ప్రజలు విద్యా, వైద్యం, ఉపాధి కనీస అవసరాల కోసం ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, ప్రభుత్వాలు మారినా ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని, ఈ పోరాటాల రూపకల్పన కోసమే ఈ నెల 16న పార్టీ మహాసభ జరుగబోతుందని దీనిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రేపాక కుమార్, గ్రామ శాఖా కార్యదర్శులు ఎండీ. ఏజాస్, గుండ్ర రవీందర్, కొంగరి కృష్ణమూర్తి, కర్ణ కంటి నాగరాజు, యాదారం బ్రహ్మయ్య, తరిగొప్పుల సహదేవులు, నరేష్, సూర్న శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ మార్కెట్ కంటే మూడింతలు ఇస్తాం...!

-మహమ్మదాపూర్‌లో నిర్వాసితుల గ్రామసభ



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

ప్రాజెక్ట్ నీటిని వదిలేందుకు చేపట్టే మైనర్ కాల్వకు భూములు ఇచ్చే రైతులకు బహిరంగ మార్కెట్ కంటే మూడింతల పరిహారం ఎక్కువ ఇస్తామని హుస్నాబాద్ తహసీల్దార్ రవీందర్ రెడ్డి తెలిపారు. గురువారం హుస్నాబాద్ మండలంలోని మహమ్మదాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మైనర్ కాలువ భూ నిర్వాసితులతో గ్రామసభ నిర్వహించారు. 30 మందికి సమాచారం ఇచ్చిన గ్రామ సభకు 5 రైతులు మాత్రమే హాజరయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కాల్వల నిర్మాణం కోసం రైతులు ముందుకు రావాలన్నారు. బోరు, బావితో పాటు రైతులు కోల్పోయే ప్రతి దానికి ఓ రేటు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. భూనిర్వాసితులతో పోలిస్తే మేమంతా అని తెలిపారు. అధికారులు నిర్వాసితులకు అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రమేష్, ప్రాజెక్ట్ అధికారులు, పంచాయతీ కార్యదర్శి శ్రేయ రైతులు పాల్గొన్నారు.

త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలి



-ఆర్డీవో చంద్రకళ

నవతెలంగాణ-కొండపాక

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక, కుల గణన సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ తెలిపారు. కుకునూరుపల్లి తహసీల్దార్ కార్యాలయంలో సర్వే తీరుపై గురువారం సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ల వారిగా సర్వే రిపోర్ట్‌ను పరిశీలించారు. సర్వే గడువులోపు పూర్తి అయ్యేలా చూడాలన్నారు. అన్ని వివరాలు సేకరించి పొందు పరచాలన్నారు. సర్వే విజయవంతం అయ్యేలా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో సర్వే స్పెషల్ ఆఫీసర్ నాగరాజు, తహసీల్దార్ మల్లికార్జున్ రెడ్డి, ఎంఈఓ బి సత్తయ్య, ఎంపీ ఓ విష్ణు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-మర్కుక్



వడ్ల కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి టి. నాగేందర్ రెడ్డి రైతులకు సూచించారు. గురువారం వరదరాజపూర్ కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడితూ మండలంలో వానకాలం 7560 ఎకరాల్లో వరి సాగు చేశారన్నారు. రైతులు ఇప్పుడిప్పుడే కోతలు ప్రారంభమైనవి, రైతులు పండించిన వడ్లను ప్రభుత్వము కొనుగోలు చేస్తుందని, తేమశాతం 17 కంటే తక్కువగా ఉన్న వడ్లను కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకురావాలని రైతులకు సూచించారు.

హైడ్రా తరహా అథారిటీ అమలు చేయాలి

-ఏఐఏవైఎస్ మండలాధ్యక్షులు దీటీ బాలనర్స్



నవతెలంగాణ-బెజ్జంకి

ప్రభుత్వ చెరువు శిఖం, నాలాలు, ఎఫ్టీఎల్ భూములను ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను కూల్చివేస్తూ ప్రభుత్వ భూముల పరిరక్షణకు కృషి చేస్తున్న హైడ్రా తరహా అథారిటీని మండలంలో అమలు చేయాలని ఏఐఏవైఎస్ మండలాధ్యక్షులు దీటీ బాలనర్స్ గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. విధుల్లో కమిషనర్ ఏవీ రంగనాథ్ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ భూములను తిరిగి అప్పగిస్తున్నందుకు ఆయన హర్షం వ్యక్తం చేస్తున్నట్టు పేర్కొన్నారు. మండలంలోని ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురయ్యాయని అధికారులు సందర్శించి విచారణ జరిపి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని కోరారు.

నేర్చుకున్న విద్యను సమాజ అభివృద్ధికి ఉపయోగించాలి

-మెడికల్ కాలేజీ డైరెక్టర్ డాక్టర్ విమల థామస్



నవతెలంగాణ-సిద్దిపేట

మెడికల్ విద్యలో నేర్చుకున్న విజ్ఞానాన్ని సమాజాభివృద్ధికి ఉపయోగించాలని మెడికల్ కాలేజీ డైరెక్టర్ డాక్టర్ విమల థామస్ అన్నారు. గురువారం మెడికల్ కళాశాలలో మొదటి ఏడాది ఎంబీబీఎస్ కోర్సులో చేరిన విద్యార్థులకు తెల్లకోట్లను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి మన చదువు ఉపయోగపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనాటమీ విభాగాధిపతి డాక్టర్ అమృత రూప, మెడికల్ సూపరింటెంట్ డాక్టర్ శాంతి, పలు విభాగాల అధిపతులు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు పాల్గొన్నారు.

వేద ఇంటర్నేషనల్ స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్

నవతెలంగాణ - కొండపాక



కొండపాకలోని వేద ఇంటర్నేషనల్ స్కూల్‌లో గురువారం ఫుడ్ ఫెస్టివల్ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి పి.శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన ఆహార పదార్థాలను సుమారు 100 స్టాల్ లలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడు తూ శుభ్రతతో పాటు పౌష్టికాహారము పట్ల విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాల ద్వారా అవగాహన ఏర్పడుతుందన్నారు. అనంతరం వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పిల్లట్, షబాబి, రోమిల పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నూతన వధూ వరులను ఆశీర్వదించిన హరీశ్‌రావు



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని పలు వివాహాలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివిధ మండపాల్లో జరిగిన వివాహ వేడుకల్లో ఆయన పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజనర్సు, తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు

నవతెలంగాణ-కొండపాక



కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చుని డీఈవో శ్రీనివాసరెడ్డి అన్నారు. కొండపాక మండలం దుద్దెడ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ లేబను బుధవారం ప్రారంభించారు. అలాగే బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సమగ్ర అవగాహన అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, టీఎస్‌యూటీఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధంగా చదివి విజయాలు అందుకోవాలి

- జిల్లా కలెక్టర్ మను చౌదరి



నవతెలంగాణ-సిద్దిపేట

విజేతలను ఆదర్శంగా తీసుకొని, ప్రణాళిక బద్ధంగా చదివి విజయాలను అందుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి యువతకు సూచించారు. గురువారం సిద్దిపేట గ్రంథాలయంలో గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో కలెక్టర్ పాల్గొని, ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కేడం లింగమూర్తి జిల్లాలో గ్రంథాలయల ద్వారా చదువుకోవడం వలన యువత సాధించిన ఉద్యోగాల గురించి తెలియజేసి, దుబ్బాక, మిరుదొడ్డి నుంచి కాంపిటేషన్ ఎగ్జామ్స్ కోసం ప్రిపేర్ అవడానికి సిద్దిపేట గ్రంథాలయానికి రోజు రావడానికి యువతకు ఇబ్బంది కలుగుతుందని, అక్కడి లైబ్రరీలో సౌకర్యాలు పెంచాలని, సిద్దిపేట లైబ్రరీలో రీడర్స్ కోసం అదనపు గది, టాయిలెట్స్, ప్రహరీ గోడ నిర్మించాలని, పార్కింగ్ సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో గోల్ పెద్దగా పెట్టుకుని, ప్రణాళిక బద్ధంగా ప్రతిరోజూ చదివితే ఉన్నంత స్థానానికి ఎదుగుతారని అన్నారు. బాబాసాహెబ్ డా. బిఆర్ అంబేద్కర్ లాంటి వారు కష్టపడి చదువుకొని సమాజానికి ఉపయోగపడేల ఉన్నంతంగా ఎదిగిన వారిని ఆదర్శనంగా తీసుకోవాలన్నారు. టిజీపిఎస్సి గ్రూప్ 2, 3 పోస్ట్ లతో పాటు అన్ని ప్రభుత్వ ఎగ్జామ్స్ చక్కగా ప్రిపేర్ ఆయి రాయాలన్నారు. యుపిఎస్సీ సివిల్ సర్వీస్ పరీక్ష కోసం తాను ఎలా చదివి మొదటిసారే ఎలా విజయం సాధించింది తెలిపి, సివిల్ సర్వీస్ మూడు విడుతల పరీక్ష కోసం ఏయే బుక్స్ చదువలో, ఎలా ప్రిపేర్ కావాలో మోటివేషన్ చేశారు. అలాగే విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా లైబ్రరీలో అవసరమైన వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరికృష్ణ, గ్రంథాలయ అధికారులు, విద్యార్థులు, రీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల పేర..అక్రమ దందాలు..!

-బీఆర్ఎస్ మండల నాయకుడు కనగండ్ల తిరుపతి

- అనుమతుల పత్రాలందించాలని వినతిపత్రమందజేత



నవతెలంగాణ-బెజ్జంకి

అధికారుల అనుమతులు న్యాయం టూ అధికార పార్టీ నాయకులు మండలంలోని మోయతుమ్మెద వాగు ఇసుకను తరలించి అక్రమ నిల్వలు ఏర్పాటు చేస్తున్న, సాగు కాల్వ మట్టిని అక్రమంగా తరలిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారులు విధుల నిర్వర్తనలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల అక్రమ దందాలకు పెట్టింది పేరుగా బెజ్జంకి మండలం ప్రత్యేకతను చాటుకుంటుందని బీఆర్ఎస్ మండల నాయకుడు కనగండ్ల తిరుపతి ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలోని తహసిల్, ఎంపీడీఓ కార్యాలయాల్లో అయా అధికారులకు ఇసుక, మట్టి రవాణకు జారీ చేసిన అనుమతుల పత్రాలను లిఖితపూర్వకంగా అందజేయాలని సమాచార హక్కు ద్వారా తిరుపతి ఫిర్యాదు అందజేశారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో సాగు కాల్వ కట్ట మట్టిని గ్రామ పంచాయతీ ట్రాక్టర్ల ద్వారా తరలించి చదును చేయడం హర్షనీయమని, పంచాయతీ ట్రాక్టర్ల వినియోగానికి ఉపయోగించిన ఇందన ఖర్చు వివరాలను లిఖిత పూర్వకంగా అందజేయాలని ఎంపీడీఓకు స.హ చట్టం, అక్రమ దందాలను అరికట్టాలని కనగండ్ల తిరుపతి వినతిపత్రమందజేశారు.

ప్రజలకు న్యాయమైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి.పాల్వన్ కుమార్



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం వైద్య ఆరోగ్యశాఖ ఆఫీసులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.పాల్వన్ కుమార్ సమీక్ష సమావేశం జరిపి గురువారం అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ఐపీ/ ఓపీ సంఖ్య పెంచాలని, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని, కాలం చెల్లిన మందులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, 12 వారాలలోపు గర్భిణీ స్త్రీల నమోదు సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని, అన్ని ఆరోగ్య కార్యక్రమాల పైన, ముఖ్యంగా తల్లి బిడ్డల సంక్షేమ కార్యక్రమాల పైన ప్రజల్లో అవగాహన కల్పించాలని, అసంక్రమిత వ్యాధుల కార్యక్రమాలు భాగంగా 30 ఏండ్లు పైబడిన ప్రజలందరికీ పరీక్షలు నిర్వహించి టీ-హెచ్‌యుబీకి పంపించాలని, అవసరం ఉన్న వారికి మందులు ఇవ్వాలని, పరిసరాల, వ్యక్తిగత శుభ్రతను పాటించే విధంగా ప్రతి శుక్రవారం మంగళవారము డ్రైడే నిర్వహించాలని, చలి తీవ్రతను తట్టుకునేందుకు, ప్రజల్లో అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎప్పుడు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సమయపాలన పాటించాలని సమయపాలన పాటించని వారిపైన చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్య అధికారులకు ఆరోగ్య కార్యక్రమాల, ముఖ్యంగా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ద్వారా అందించే వ్యాక్సిన్ లను 100శాతం పిల్లలకు అందే విధంగా చూడాలని, సమయపాలన పాటించాలని పాటించని వారి పైన చర్యలు ఉంటాయని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ పీఓఎన్‌యుహెచ్ ఆరోగ్య వైద్య అధికారులు ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఆనంద్, అరుణ్ కుమార్, నారాయణ రావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీకాంత్ యాదవ్, పిఓ అధికారులు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

గ్రంథాలయాలలను అభివృద్ధి చేయాలి

- జిల్లా గ్రంథాలయాల చైర్మెన్‌కి వినతిపత్రం అందజేసిన యువత



నవతెలంగాణ-మిరుదొడ్డి

దుబ్బాక నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రంథాలయాలలను అభివృద్ధి చేయాలని గ్రంథాలయాల చైర్మెన్ లింగమూర్తికి దుబ్బాక నియోజకవర్గంలోని యువ నాయకులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సూకురి ప్రవీణ్ మాట్లాడుతూ మిరుదొడ్డి, దుబ్బాక లైబ్రరీలను అభివృద్ధి చేసి మౌళిక వసతులను ఏర్పాటుచేసి, డిజిటల్ లైబ్రరీలుగా మార్చాలని విన్నవించగా చైర్మెన్ సానుకూలంగా స్పందించి వెంటనే కలెక్టర్‌తో మాట్లాడగా వారు కూడా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. త్వరలోనే మిరుదొడ్డి, దుబ్బాక లైబ్రరీలను సందర్శించి అధికారుల, నాయకుల దృష్టికి తీసుకువెళ్లి యువతకు, నిరుద్యోగులకు అన్ని కాంపిటీటివ్ బుక్స్, నెల నెలా వచ్చే విజేత మాసపత్రికలు తదితర పుస్తకాలను అందుబాటులో ఉండేట్లు చూస్తామని చైర్మెన్ లింగమూర్తి హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు కీసరి స్వామి, కాంగ్రెస్ మున్సిపాలిటి ఓబీసీ అధ్యక్షులు వడిచెర్ల వెంకటేశం, పాల్గొన్నారు.

దళిత మహిళ ఆత్మహత్యకు కారకుడైన వ్యక్తిని అరెస్టు చేయాలి

- నిందితుడి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు పెట్టాలి
- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



నవతెలంగాణ-మర్కుక్

దళిత వివాహితను వేధింపులకు పాల్పడి అత్మహత్యకు కారణమైన నిందితుడిని తక్షణమే అరెస్టు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మర్కుక్ మండలంలోని ఎర్రవల్లి గ్రామానికి చెందిన దళిత యువతి ఇస్తారి ప్రియాంక(24) ఆత్మహత్యకు కారణాలను మృతురాలు బంధువులను, గ్రామ మహిళలను కలిసి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిందితుడు కుంట బాస్కర్ మృతురాలును లైంగికంగా, మానసికంగా వెధించడంతో ఆత్మహత్య చెసుకున్నదన్నారు. నిందితుడి పై మర్కుక్ పోలీసులు కేవలం బీఎన్ఎస్ కింద మాత్రమే కేసు నమోదు చేసి చేతులు దులుపేసుకున్నారన్నారు. నిందితుడు బహిరంగంగా తిరుగుతున్న, పోలీసులు పట్టించుకోలేదని మండి పడ్డారు. నిందితుడి తక్షణమే అరెస్టు చెసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిందితుడు పై ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దళిత మహిళల ప్రాణాలకు, మానలకు రక్షణ లేదన్నారు. లేనిచో జిల్లా వ్యాప్త అందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సంఘటన పై జాతీయ ఎస్సీ కమిషన్, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్లకు ఫిర్యాదు చేస్తామని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. మృతురాలకు ఇద్దరు పసి పాపలు వున్నారని వారి బాగోగులను ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు, తదితరులున్నారు.

ప్రజలు రోడ్ల మీదికి వచ్చే పరిస్థితి

- మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

గడిచిన పదకొండు నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలిపే పరిస్థితి వచ్చిందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గురువారం గజ్వేల్ మండలంలోని అహ్మదీపూర్ గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు సహకారంతో ఈ చెక్కులు మంజూరూ అయ్యాయని పేర్కొన్నారు.లబ్ధిదారులలో వడ్ల సరేష్ రూ.26 వేల500, సిద్దోళ్ల లక్ష్మి రూ.13వేల500, చడా సంధ్య రూ.34 వేలు, బుర్కి భాగ్య రూ. 13 వేల500 చెక్కులను వారికి అందచేశమన్నారు. బడికి పోయే పిల్లల నుంచి పింఛన్లు అందుకునే అవ్వా తాతల దాకా రోడ్లు ఎక్కి నిరసనలు చేస్తున్నారన్నారు. కేసీఆర్ బతుకమ్మ పండుగ వేల చీరెలు కేసీఆర్ కిట్లు, న్యూట్రీషన్ కిట్లు ఇచ్చిండని, చెరువుల్లో చేపలు వేసి, గొర్రెలు ఇచ్చిండన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పోయాక అన్నీ పోయాయని వాపోయారు.నేడు 10వేలు, రేపయితే 15వేల రైతు భరోసా అన్నరని, ప్రజలు నమ్మితే నట్టేట ముంచారన్నారు.ఏది ఏమైనా ప్రస్తుతం కేసీఆర్ లేని లోటు తెలంగాణ రాష్ట్ర ప్రజలకి అర్థం అవుతుందన్నారు. రానున్న రోజుల్లో ఇంకా బలమైన ప్రతిపక్ష పాత్ర పోషించి హామీలు నేరవేరెవరకు గట్టిగా పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షులు మద్ది రాజిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో ఆప్షన్ అహ్మద్, నిజామొద్దీన్, ఆనందం,నాయకులు కొత్తపల్లి రామగౌడ్, బాలయ్య, బుచ్చిరెడ్డి, సత్య గౌడ్, కిష్టారెడ్డి, శ్రీనివాస్, అయ్యాలం, భిక్షపతి, లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు..

మాలల మహాపాదయాత్ర సన్నాహక సమావేశం



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ చేపట్టిన మాలల మహాపాదయాత్ర సన్నాహక సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు, రాష్ట్రా పొలిటిబ్యూరో చైర్మెన్, పాదయాత్ర ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి ర్యాకం శ్రీరాములు మాట్లాడుతూ ఈ నెల 21న సిద్దిపేట జిల్లాలోకి ప్రవేశించే మాలల -మహా పాదయాత్రను విజయవంతం చేయాలని అన్నారు. 21నా జక్కాపూర్ గ్రామంలో జిల్లాలోకి ప్రవేశించి, పాదయాత్ర 23న రాత్రి నిజాంపేట్ తో ముగుస్తుందని తెలిపారు. దీనికి పాదయాత్ర కన్వీనర్ గా ఎలుక దేవయ్యని, మొబులైజేషన్ ఇంచార్జిగా బట్టి సత్యనారాయణని ఏకగ్రీవంగా నియమించడం జరిగిందని తెలిపారు. పెద్దలు, మేధావులు, విద్యార్థులు, మాల- మాల అనుబంధ కులబంధవులు పాల్గొనాలని కోరారు. సిద్దిపేట సదర్ మాల సంగం సంపూర్ణ మద్దతు తెలిపారు. అదేవిధంగా సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించిన లింగమూర్తిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు, నాయకులు బుట్టి సత్యనారాయణ, ఎలుక దేవయ్య,యాదగిరి, ఆరె కిశోర్, జాల శ్రీనివాస్, దారస్వామి, బొల్లం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబం కోసం ప్రజల ఆస్తులను గుంజుకోవద్దు

- బీఆర్ఎస్ గజ్వేల్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

అల్లుడు, అన్నదమ్ముల కోసం కొడంగల్ ప్రజల నోట్లో మట్టి కొట్టి ఆస్తులు సంపాదించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని బీఆర్ఎస్ గజ్వేల్ ఇంచార్జి ప్రతాప్‌రెడ్డి విమర్శించారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో పరిశ్రమలను వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు కుటుంబ సభ్యులకు పరిశ్రమలు తీసుకొచ్చి రైతుల నోట్లో మట్టి కొట్టి కుటుంబ సభ్యులకు సద్దన్నం పెడుతున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే పట్నం మహేందర్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రైతులను ప్రజలను ఇబ్బంది పెడుతున్న ఏ నాయకులైన ఈ ప్రభుత్వాన్ని నిలదీసే స్వేచ్ఛ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కల్పించారని అది రేవంత్ రెడ్డి మర్చిపోవద్దని అన్నారు. గతంలో రేవంత్ రెడ్డి మల్లన్న సాగర్‌లోని ఏటిగడ్డ కిష్టాపూర్ లో రెండు రోజుల దీక్ష చేపట్టినప్పుడు గతంలోని కేసీఆర్ ప్రభుత్వం పోలీసులను పెట్టి రేవంత్ రెడ్డిని అరెస్టు చేయలేదన్నారు. పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం భూములు సేకరించినప్పుడు 80శాతం ప్రజల ఆమోదం ఉంటేనే భూ సేకరణ చేయాలని చెప్పిన మాటలు రేవంత్ రెడ్డి మర్చిపోయారని గుర్తు చేశారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వం ఫార్మాసిటీని భూసేకరణ చేసి దేశంలోనే నెంబర్ వన్ ఫార్ములను తయారు చేయాలనే ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం సంకల్పించింది అన్నారు. అల్లుడు కోసం, అన్నదమ్ముల కోసం ఫార్మాసిటీ రద్దుచేసి ఆ ఫార్మాసిటీని కొడంగల్ తీసుకెళ్లి అమాయక రైతుల ఆమోదం లేకుండానే భూములను గుంజుకొని రైతులపై లాఠీచార్జి చేస్తూ రైతులను నయవంచనకు గురి చేస్తూ రైతులపై అక్రమ కేసులు పెట్టిన దుర్మార్గపు ప్రభుత్వం అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. ఫార్మాసిటీని పది ప్రాంతాల్లో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రాథమిక పాఠశాలకు ప్రింటర్ బహుకరణ



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం నాగపురి గ్రామ ప్రాథమిక పాఠశాలకు గురువారం అదే గ్రామానికి చెందిన ప్రజ్ఞాపురం నర్సింహులు సుమారు రూ.20 వేల విలువ గల ప్రింటర్‌ను బహుకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో నర్సింహులు మాట్లాడుతూ పాఠశాలకు అవసరమైన ఏ సహాయమైన చేయడానికి ముందుంటామని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులు, గ్రామానికి పేరు తీసుకురావాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు దాతలు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని, పాఠశాలను ప్రయివేటు పాఠశాలకు దీటుగా రూపొందించుకోవడంలో గ్రామస్తుల సహకారం అవసరమని అన్నారు. గ్రామస్తుల సహాయంతో పాఠశాలను మండలంలోనే ఆదర్శవంతమైన పాఠశాలగా నిలుపుతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నర్సింహులును ఉపాధ్యాయులు శాలువా, మెమోంటోతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బండమీది సంతోషి కరుణాకర్, నల్లపోచమ్మ దేవాలయ కమిటీ చైర్మెన్ గూడెం మహేష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ శోభ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో మధుమేహ పై అవగాహన ర్యాలీ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ జిల్లా ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ సాయి కిరణ్ ఆదేశానుసారం గురువారం జాతీయ మధుమేహ వ్యాధిగ్రస్తుల దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ సభ్యులు డాక్టర్ లింగం మాట్లాడుతూ మధుమేహ వ్యాధిగ్రస్తులందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. తెల్లటి ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని చెక్కరి, మైదా, బియ్యము, ఉప్పు, పాలు, మొదలైన పదార్థాలు మితంగా వాడాలన్నారు. ప్రతిరోజు కనీసం అర్ధగంట వ్యాయామము కాలినడక నడవాలని జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని ప్యాక్ చేసిన వస్తువులకు మితముగా తినాలని శరీరంలోని అనేక ఆర్గాన్స్ మీద దీని ప్రభావం ఉంటుందన్నారు. నరాల బలహీనత, కంటిచూపు, గుండె జబ్బులు, జీర్ణ వ్యవస్థ, మీద ప్రభావం పడుతుందని మనిషి ఆరోగ్యం క్షీణిస్తుందని మన ఆరోగ్యం మన చేతుల్లో ఉందన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగపెల్లి అయిలయ్య ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఆరోగ్య సమస్యలు వస్తే ప్రభుత్వ సాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి పెద్ద ఎత్తున సాయం అందిస్తున్నామని అన్నారు. అనంతరం లబ్దిదారులైన కోనేటి సమ్మయ్య, కాశబోయిన శ్రీలత యాదగిరిలకు చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చింతల మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కాశబోయిన ఎల్లయ్య మాజీ వార్డ్ మెంబర్ గంగారపు అనిల్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అక్బర్ పాషా, ఎలసాని వెంకటయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు దాసరి చిన్న, తదితరులు పాల్గొన్నారు.



211 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు పంపిణీ

నవతెలంగాణ-మర్కుక్

ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మకమైన విద్యా అందుతుందని ఎడ్యుకేట్ అండ్ ఎన్‌రిచ్ ఫౌండేషన్ అధ్యక్షులు గార్లపాటి మధు సూదన్ స్పోర్ట్స్ డ్రెస్‌లను అందజేశారు. గురువారం బాలల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న 211 మంది విద్యార్థులకు ఎడ్యుకేట్ అండ్ ఎన్‌రిచ్ ఫౌండేషన్ ఫౌండర్ ప్రతీక్ శీలా, అధ్యక్షులు మధుసూదన్ స్పోర్ట్స్ డ్రెస్‌లను పిల్లలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో తల్లిదండ్రులు భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. అంగడికిష్టాపూర్ పాఠశాల కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నడుస్తుందన్నారు. పాఠశాల అభివృద్ధికి మాజీ సర్పంచ్ దుద్దెడ రాములు గౌడ్, గ్రామస్తుల కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.బాలకిషన్ , ఉపాధ్యాయులు రామకృష్ణ రెడ్డి ,హారిక ,సంతోష్,చిన్ని కృష్ణ, మాజీ ఉప సర్పంచ్ కోండల్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ నాగమణి, ఎస్ఎంసీ చైర్మెన్ బాల్ రెడ్డి, కుమ్మరి కనకయ్య, నాయకులు మీసాల శ్రీనివాస్ రెడ్డి, దుద్దెడ నర్సింలు గౌడ్, మన్నె అంజనేయులు, స్టార్ యూత్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, విద్యార్థులు, ఉన్నారు.



డిగ్రీ కళాశాలలో గ్రంథాలయం వారోత్సవాలు



నవతెలంగాణ-గజ్వేల్

గవర్నమెంట్ డిగ్రీ కళాశాల గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం అయినాయి. కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ ఆవులపాటివేణు ఆధ్వర్యం కళాశాల ప్రిన్సిపల్ కమలా క్రిష్టియానా ఈ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు తరచూ లైబ్రరీకి వెళుతూ విజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ జీవిత నైపుణ్యాలు అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి జీవితంలో సక్సెస్ కావాలంటే పుస్తక పఠనం అలవర్చుకోవాలని విధ్యార్థులని ఉద్దేశించి చెప్పారు. లైబ్రేరియన్ డాక్టర్ వేణు మాట్లాడుతూ అయ్యాంకి వెంకట రమణయ్య గారు 1968 లో మద్రాస్‌లో భారత దేశంలో ఉన్న లైబ్రేరియన్‌లతో మీటింగ్ ఏర్పాటు చేసి ఇండియన్ లైబ్రరీ అసోసియేషన్ ను స్థాపించి ప్రతి ఏడాది నవంబర్ నెల 14 నుంచి 20 వరకు జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను నిర్వహించాలని తీర్మానించి అప్పటి నుంచి ఈ వారోత్సవాలను ప్రతి ఏడాది నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ అధ్యాపకులు శ్రీలత, వీరయ్య, జయరాజు, శోభారాణి, సుజాత, మొదలగు వారు పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు



నవతెలంగాణ-చేర్యాల

నేటి బాలలే రేపటి పౌరులని ప్రిన్సిపాల్ డి.శ్యామల అన్నారు. భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు, బాలల దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణ కేంద్రంలోని పంచతంత్ర పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు నెహ్రూ విగ్రహానికి పూలమాలవేసి సత్కరించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులచే నిర్వహించిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సమాజంలో అందరితో కలిసి మెలిసి మెలగాలని, ప్రేమపూర్వకంగా ఆప్యాయత, అనురాగం, గౌరవంతో మెలగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు మండలంలో విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-మద్దూరు

నేడు మద్దూరు మండలంలోని మర్మముల, సలాక్ పూర్, ధర్మారం, లద్నూర్ గ్రామాల్లో విద్యుత్ వైర్లకు ఆనుకున్న చెట్లను తొలగించేందుకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని .మద్దూరు ఇంచార్జ్ ఏఈ మధు, గురువారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వైర్లను ఆనుకొని ఉన్న చెట్లను తొలగించేందుకు మర్మముల, సలాక్ పూర్, ధర్మారం, లద్నూర్, గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. విద్యుత్ అంతరాయానికి గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.

నూతన వధూవరూలను ఆశీర్వదించిన మాజీ మంత్రి



నవతెలంగాణ-నంగునూరు

మండలం రాజగోపాల్ పేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పరమాండ్ల మల్లేశం కుమారుడి వివాహం సందర్భంగా నూతన వధూవరూలను గురువారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆశీర్వదించారు. అదే గ్రామంలో రంగు వారి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాన్ని అందుకున్న హెచ్ఎం



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

టెక్ మహేంద్ర ఫౌండేషన్, సహాయక ట్రస్ట్, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో మండలానికి ఒక ఉపాధ్యాయునికి శిక్షణ పూర్తి చేసుకుని ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. గురువారం డీఈవో చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మధుసూదన్‌ల శ్రీనివాస్ మాట్లాడుతూ టెక్ మహీంద్రా వారు సైన్స్ కిట్టుని, ప్రశంసా పత్రాన్ని ఐదు రోజుల శిక్షణ పూర్తి చేసిన సందర్భంగా అందజేశారన్నారు. కొడకండ్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి అవకాశం తగ్గడం సంతోషకరమన్నారు.

ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శికి పరామర్శ



నవతెలంగాణ-చేర్యాల

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన అందె బీరయ్య తమ వ్యవసాయ బావి వద్ద పనులు చేస్తూ ప్రమాదవశాత్తు కింద పడి చేయి విరిగిన విషయాన్ని తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి గురువారం ఫోన్‌లో బీరయ్యతో మాట్లాడి పరామర్శించి, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి చికిత్స కోసం తమ నీలిమ హాస్పిటల్‌కు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చేతి రెడ్డి సందీప్ రెడ్డి ఉన్నారు.

ట్రాఫిక్ సమస్యలపై కమిషన్ ఏజెంట్లతో సమావేశం



నవతెలంగాణ-ములుగు

మండలంలోని వంటిమామిడి వ్యవసాయ మార్కెట్ వద్ద రోజురోజుకు పెడుతున్న ట్రాఫిక్ సమస్యలపై కమిషన్ ఏజెంట్లతో గురువారం సమావేశమైన గౌరారం సీఐ మహేందర్ రెడ్డి, ములుగు ఎస్ఐ విజయ్ కుమార్‌లు ట్రాఫిక్ సమస్యల వల్ల రైతులకు, ప్రయాణికులకు ఎలాంటి సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని వివరించారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ శాఖ అధికారులు రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ప్రసాద్ రావు, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, వంటిమామిడి మార్కెట్ సెక్రటరీ రేవంత్ పాల్గొన్నారు.


మండల కేంద్రానికి చెందిన వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-తొగుట

వ్యక్తి అదృశ్యంమైన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్ఐ రవికాంత్ రావు తెలిపిన సమాచారం ప్రకారం గ్రామానికి చెందిన ఆదిమూలం వెంకటేష్ మద్యానికి బానిస అయి తరచూ భార్యతో గొడవ పడుతుండేవాడు. బుధవారం ఉదయం ఎవరికి చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోయాడని తెలిపాడు. చుట్టుపక్కల, బంధువుల ఇండ్లలో అతని గురించి వెతికిన ఆచూకీ లభించలేదు. అతని సెల్ ఫోన్ నెంబర్ స్విచ్ ఆఫ్ చేసినట్లు వస్తుంది. అతడు ఇంట్లో నుంచి వెళ్ళినప్పుడు తెలుపు రంగు షర్ట్, బ్లూ కలర్ ప్యాంటు ధరించి ఉన్నాడని అతని భార్య ఆదిమూలం జ్యోతి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



నవతెలంగాణ-కోహెడ

బీహార్ రాష్ట్రానికి చెందిన దీపక్‌కుమార్ (20) జీవనోపాధికి తెలంగాణకు వలస రాగా గురువారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని వింజపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బట్టోల గ్రామం, చౌలబార్ తాలుకా, పశ్చిమ చంపారన్ జిల్లా, బీహార్ రాష్ట్రానికి చెందిన దీపక్‌కుమార్ గత రెండు నెలల క్రితం జీవనోపాధి కొరకు మండలంలోని వింజపల్లి గ్రామ శివారులో మణిదీప్ పౌల్ట్రీ ఫామ్‌లో పనిచేస్తున్నాడు. గురువారం ప్రక్కనే ఉన్న స్థలంలో కూరగాయలు కోసేందుకు వెళ్ళి అక్కడే ఉన్న ఇనుపరాడ్‌ను ప్రక్కకు పెట్టేందుకు ప్రయత్నించగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఉషాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అభిలాష్ తెలిపారు.

బాలల సంరక్షణ కొరకు చర్యలు

- జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

గురువారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి మాట్లాడుతూ చిన్న పిల్లలందరూ కలిసి మెలిసి సంతోషంగా ఉండాలన్నారు. బాలల సంరక్షణ కోసం అవసరమైన చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. బాలలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. బాలలు విభిన్న రంగాల్లో సత్తా చాటాలని సూచించారు. బాలలంతా తమ చిన్ననాటి నుంచే ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని సాధించడానికి కష్టపడి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు. బాలల సంరక్షణ కేంద్రాల్లో చిన్నారులకు వ్యాసరచన చిత్రలేఖనం పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించినటువంటి బాల్యవివాహాల పైన నాటిక, ఆటపాటలను ఉద్దేశించి ఆ పిల్లల్ని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అనంతరం జిల్లాలో ఉన్న పిల్లల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులకు సర్టిఫికెట్స్ అందజేశారు.అనంతరం కలెక్టర్ గారి ఆధ్వర్యంలో శిశు సంరక్షణ కేంద్రాల పిల్లలతో కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా సంక్షేమ అధికారిని శారద, అదనపు డీసీపీ మల్లారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారిని దేవకీదేవి, జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారి శ్రీనివాస్, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు నరసింహులు, మంజుల, బాల రక్షా భవన్ కోఆర్డినేటర్ మమత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాము, పాల్గొన్నారు.

4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

- టీఎస్‌యూఈఈయూ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు కె.ఈశ్వర్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

జనవరి 4, 5 తేదీల్లో జరిగే టీఎస్‌యూఈఈయూ రాష్ట్ర నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె. ఈశ్వర్ రావు కోరారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో మహాసభల సన్నాక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు, గృహాలకు, పరిశ్రమలకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేయడంలో విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు కృషి ఎంతో ఉందని, ప్రభుత్వం వీరి మూలంగానే ఉచిత విద్యుత్తును అందిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్తు రంగాన్ని ప్రయివేటీకరణ చేయడానికి అడుగులు వేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం జేఎల్ఎం నుంచి పీఅండ్‌జీ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని అన్నారు. కానీ మన సంఘము ఆధ్వర్యంలో జేఎల్ఎంలను ఏఎల్ఎంగా ప్రమోషన్ ఇప్పించగలిగామని అన్నారు. గత ప్రభుత్వం పర్మినెంట్ చేస్తామని చెప్పి ఆర్టిజన్లుగా పేరు పెట్టారని, వారిని కూడా ఇతర హోదాల్లోకి కన్వర్షన్ ఇప్పించడానికి ఐక్య పోరాటాలు చేస్తున్నామని అన్నారు. అన్ మ్యాన్ వర్కర్లను స్కిల్డ్ వర్కర్‌లగా రెగ్యులర్ చేయడానికి కృషి చేస్తున్నామని అన్నారు. నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లయ్య, గోపాలస్వామి, టీఎస్‌యూఈఈయూ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవర్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ స్వామి, మధు, ఎస్పీడీసీఎల్ అధ్యక్షులు చంద్ర రెడ్డి, కార్యదర్శి సత్యం, రాష్ట్ర నాయకులు మురళి, సుధాకర్, రవీందర్, అశోక్, విష్ణు, జాకీర్ పాల్గొన్నారు.

ఘనంగా 71వ అంతర్జాతీయ సహకార దినోత్సవం



నవతెలంగాణ-తొగుట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రత్యేక చొరవతో రైతును రాజుగా మార్చాలని సొసైటీ చైర్మెన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని 71వ అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా సొసైటీ కార్యాలయం ఆవరణలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొగుట మండల రైతులందరికీ అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. రైతుల సంక్షేమానికి సొసైటీ ఎంతగానో తోడ్పడుతుందని వెల్లడించారు. సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నా రని చెప్పారు. భవిష్యత్తులో రైతుల సంక్షేమానికి ప్రభుత్వం సహకార సంఘాలను బలోపేతం చేస్తూ మరింత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మెన్ కురుమ యాద గిరి, డైరెక్టర్ నారాయణరెడ్డి, సీఈఓ గంగారెడ్డి, కార్యాలయం సిబ్బంది చంద్రశేఖర్,పెంటయ్య తది తరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ డీఎం



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో పరిధిలోని సమస్యలు తెలుసుకునేందుకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిపి డిపో మేనేజర్ పవన్ అన్నారు. గురువారం ప్రజ్ఞాపూర్ డిపో కార్యాలయంలో ఆయన విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటామని వారి సలహాలు సూచనలు పరిగణలోకి తీసుకుంటామన్నారు. నేడు సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు డిపో డయల్ యువర్ ప్రోగ్రాం లో సలహాలు, సూచనలకు 99592 26270 నంబరు ఫోన్ చేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, పాల్గొన్నారు.

మీ భవిష్యత్తు మీ చేతిలోనే

- హుస్నాబాద్ సీఐ కోంద్ర శ్రీనివాస్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

విద్యార్థి దశ చాలా కీలకమని మీ దశను మీరే మార్చుకునే అవకాశం మీ చేతుల్లో ఉంటుందని హుస్నాబాద్ సీఐ కొంద్ర శ్రీనివాస్ అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని అపోలో ఒకేషనల్ జూనియర్ కాలేజ్‌లో విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలన్నారు. చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దన్నారు. నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ గణేష్, అధ్యాపకులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య, మహిళా కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుళ్ల శివకుమార్ కృష్ణతో పాటు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు



నవతెలంగాణ-నంగునూరు

బాలల దినోత్సవం పురస్కరించుకుని నంగునూరు మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివధ అంశాలపై పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని పేర్కొన్నారు. జవహర్ లాల్ నెహ్రూను స్ఫూర్తి గా తీసుకొని చదువుల్లో ముందుకు వెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు మహోత్సవ కార్యశాల



నవతెలంగాణ-మర్కుక్

బీజేపీ సభ్యత్వ నమోదు మహో త్సవం కార్యశాల కార్యక్రమంలో భాగంగా బీజేపీ మర్కుక్ మండలాధ్యక్షులు సాయి ఎరెడ్డి రాంరెడ్డి అధ్వర్యంలో సమావేశం ంగురువారం మండల కేంద్రమైన మర్కు క్‌లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బీజేపీ సీనియర్ నాయకులు గురువారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు హజరై మాట్లాడుతూ ప్రతి బూత్‌కు ఇద్దరు 50 సభ్యత్వాలు పూర్తి చేసి క్రియాశీలక సభ్యత్వాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీజేపీ సీనియర్, మాజీ జెడ్పీటీసీ సింగం సత్తయ్య, రమేష్ గుప్త, కొమరయ్య, నర్సింలు, శంకర్ రెడ్డి, కుంట సత్యం, రాజేందర్ సింగ్, ఉపాధ్యక్షులు తాడూరి మహేష్ గౌడ్, సంతోష్ కుమార్, సంజీవ్ రెడ్డి, పాండు సింగ్, కొండల్, ప్రవీణ్, విక్కీ, శ్రీపాల్, మండల సోషల్ మీడియా కన్వీనర్ కిషోర్ రెడ్డి, మైసిగారి బాలకృష్ణ, శక్తి కేంద్ర ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు, తదితరులున్నారు.

కర్కపట్ల గ్రామస్థులు సమన్వయం పాటించాలి

- గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

కర్కపట్ల గ్రామస్తులు సమన్వయం పాటించాలని గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి ఉన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా మర్కుక్ తహసీల్దారు కార్యాలయం వద్ద కర్కపట్ల గ్రామస్తులు మత్తడి మైసమ్మ దేవాలయం స్థలం వివాదం గురించి గ్రామస్తులు జోడాస్ కంపెనీ అధికారులు, టీఎస్ ఐసీసీ, రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు, అఖిలపక్షం నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్కపట్ల గ్రామ మత్తడి మైసమ్మ దేవాలయం స్థలం సున్నితమైన అంశం అని, త్వరలో సమస్యకు పరిష్కారం వస్తుందని సూచించారు. కర్కపట్ల మత్తడి మైసమ్మ దేవాలయం ఉన్న భూమి 291/292/293 సర్వేలో 7ఎకరాల 20 గుంటలు భూమిని టీఎస్ ఐసీసీ ద్వారా జోడాస్ కంపనీ ఇచ్చారు. యధావిధిగా కేటాయించాలని కంపెనీ యాజమాన్యానికి కర్కపట్ల గ్రామస్థులు సూచించారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, మర్కుక్ తహసీల్దారు ఆరిపా, మర్కుక్ ఎస్ఐ దామోదర్, ఆర్ఐలు శ్రీధర్, యాదగిరి,బీజేపీ సీనియర్ నాయకులు దారం గురువా రెడ్డి, కర్కపట్ల మాజీ సర్పంచ్ సుగుణాకర్ రెడ్డి గాజే నర్సింలు, కాంగ్రెస్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, బీజేపీ మండలాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి, నాయకులు గణేష్, మధు, కిషోర్ రెడ్డి, శ్రీ శైలం, మహేందర్, తదితరులున్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన హరీశ్‌రావు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామానికి చెందిన వ్యవసాయ విస్తరణ అధికారి సొప్పరి శిరీష తండ్రి సిద్దయ్య రెండు రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పరమార్శించారు.అదేవిదంగా ఇదే గ్రామానికి చెందిన బాలవ్వ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.నంగునూరు మండల కేంద్రంలో గ్రామ పురోహితులు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు అదిరాల సాయినాథ్ శర్మ నానమ్మ అదిరాల వరలక్ష్మీ ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.అంక్షాపూర్ గ్రామంలో ఆంధ్రప్రభ దినపత్రిక విలేఖరి భూసిరెడ్డి నరోత్తం రెడ్డి తండ్రి మల్లారెడ్డి ఇటీవలే మరణించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ అనుబంధ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

- జిల్లా విద్యాధికారి ఈ. శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈఓ ఈ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ మండలంలోని జడ్పీహెచ్ఎస్ ఆర్ అండ్ ఆర్ కాలనీ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలకే పంపి మరింత బలోపేతం చేయాలని కోరారు. పద్య,గద్య పఠనం లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులని అందజేసి, పాఠశాల పనితీరు పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా పాఠశాలలో కలెక్టర్ నిధుల తో, కొనుగోలు చేసిన సైన్స్ పరికరాల ల్యాబ్ ను ప్రారంభిం చారు. మల్లన్నసాగర్‌లో అన్నీ కోల్పోయి వచ్చిన తమ పిల్లల భవిష్యత్తుకు ఈ పాఠశాల మంచి భవిష్యత్తును అందిస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు. అనతి కాలంలోనే బంగారు బాటగా రూపుదిద్దుకోవడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరీముద్దీన్ ని గ్రామ పెద్దలు తల్లిదండ్రులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణ, వివిధ పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ దశ విద్యార్థుల జీవితంలో ఎంతో కీలకం



నవతెలంగాణ-రాయపోల్

ఇంటర్మీడియట్ దశ విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమని ఈ దశలో విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని అది సాధించేందుకు కృషి చేయాలని సిద్దిపేట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల యొక్క రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. అనంతరం కళాశాల సిబ్బంది, విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ఇంటర్మీడియట్ దశ అనేది విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన దశని, ఇది వారి భావి జీవితానికి పునాది అవుతుందన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకోవాలని వారు ఏంచుకున్న గమ్యస్థానాన్ని చేరుకోవడానికి ఇష్టపడి చదవాలన్నారు. జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని అధిరోహించేందుకు ఇంటర్మీడియట్ దశలోనే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ లక్ష్యం దిశగా శ్రద్ధ ఆసక్తులతో విద్యను అభ్యసించి పరీక్షలలో ధైర్యంగా నిలిచి మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు కళాశాలకు మన సిద్దిపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు మధు శ్రీవాస్తవ, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల కర్తవ్యంలో విద్యార్థులు



నవతెలంగాణ-బెజ్జంకి

ఉపాధ్యాయుల కర్తవ్యంలో విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. మండల కేంద్రంలోని ఎంపీఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వడ్లకొండ శ్రీనివాస్ అధ్వర్యంలో గురువారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా కర్తవ్యం నిర్వహించారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు, ఉపాధ్యాయుడు నారోజు శంకరా చారి పాఠ్యాంశాలు బోధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయినిలు శ్రీవిద్య, మంజుల, సంతోష పాల్గొన్నారు.



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

నారాయణరావుపేట మండలంలోని హనుమాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. డీఈవోగా నవదీప్ , ఎంఈఓ లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయులుగా దీక్షిత రెడ్డి, వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకు లు బాల్ రెడ్డి బోధించిన ఉత్తమ ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. పాఠశాల డైరెక్టర్ మనెమ్మ, ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ స్వప్న ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

- 30 మందికి రూ. 23 వేలు జరిమానా
- గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి అన్నారు. గురువారం మద్యం సేవించి వాహనాలు నడిపిన 30 మందికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు అధికమ య్యాయన్నారు. వాహనదారుడు కోల్పోతున్నారన్నారు. గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 30 మందికి, రూ.323 వేల జరిమానా విధించిందిచమన్నారు. సిబ్బందితో గత కొన్ని రోజుల గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు ప్రాంతాల్లో వాహనాలు తనిఖీ నిర్వహించమన్నారు. 30 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా బ్రీత్ ఎనలైజర్ తో నిర్ధారణ చేశామన్నారు. గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ చేసి 30 మందికి రూ.23 వేల జరిమాన విధించారన్నారు. రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మెన్ పదవి జనరల్ అభ్యర్థులకే కేటాయించాలి

-కాంగ్రెస్ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి



నవతెలంగాణ-రాయపోల్

దౌల్తాబాద్ మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవికి రిజర్వేషన్ జనరల్ కావడంతో పదవి కూడా జనరల్ అభ్యర్థులకే కేటాయించాలని దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు సర్వగారి దశరథ్ రెడ్డి అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దౌల్తాబాద్ మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవికి రిజర్వేషన్ రెండు పర్యాయాలుగా జనరల్‌కు కేటాయించబడింది. ఇంతకు ముందు ఉన్న చైర్‌పర్సన్ కూడా రాయపోల్ మండలం బీసీ మహిళకు కేటాయించారు. ఈసారి అయిన జనరల్ రిజర్వేషన్ ఉండగా జనరల్ అభ్యర్థికే చైర్మెన్ పదవి కేటాయించాలని కోరుతున్నామన్నారు. మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎన్నికలో దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండా సురేఖ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పునరాలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. పార్టీ అధిష్టానం జనరల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్నాల శ్రీనివాస్, నరసింహారెడ్డి, పాల్గొన్నారు.

ప్రపంచ మధుమేహ దినోత్సవం



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా స్ఫూర్తి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక డిగ్రీ కాలేజ్ గ్రౌండ్లో డయాబెటిక్ పై అవగాహన కలిగించారు. మధుమేహ గుర్తింపు శిబిరం ఏర్పాటు చేసి, సుమారు 90 మందికి స్క్రీనింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ హరిబాబు, జోన్ చైర్మెన్ మామిడాల సత్యానందం, టీఎన్జీవో సెక్రటరీ విక్రం రెడ్డి, కైలాస్పతి, రజినీకాంత్, శ్రీధర్, సత్యనారాయణ, రమేష్, చందు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి గండు నరహరి, ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడంతో గురువారం మృతుని కుటుంబాన్ని మద్దూరు మండల భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు. పరామర్శించి మృతుని కుటుంబానికి రూ.25వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తాపీ మేస్త్రి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్న ప్రసాద వితరణ



నవతెలంగాణ-సిద్దిపేట

వాసవి క్లబ్, యూత్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మురం శెట్టి రాజేంద్రప్రసాద్ కవిత పెళ్లిరోజు సందర్భంగా వాసవి గవర్నమెంట్ హాస్పిటల్‌లో అన్నప్రసాద వితరణ చేసినట్లు వాసవి క్లబ్ అధ్యక్షులు చకిలం రవి, యూత్ అధ్యక్షులు హరి కిరణ్ తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా తాము సంపాదించిన దాంట్లో కొంతైనా నిరుపేదలకు సహాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శివ సంతోష్, దుర్గయ్య పోశెట్టి, నాగరాజ్ పాల్గొన్నారు.

మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి..

-బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి



నవతెలంగాణ-బెజ్జంకి

రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు, 420 సబ్ గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన సుమారు 11 నెలలు గడుస్తున్న హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. గురువారం మండలంలోని ఆయా గ్రామాల్లో గంగాడి కృష్ణారెడ్డి మండల బీజేపీ నాయకులతో కలిసి పర్యటించి బీజేపీ సభ్యత్వ నమోదును సమీక్షించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పార్టీని బలోపేతం చేయాలని కృష్ణారెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్ రావు, మండలాధ్యక్షులు కొలిపాక రాజు, యువమోర్చా మండలాధ్యక్షులు తూముల రమేశ్ యాదవ్, సంగ రవి, రాచకొండ శ్రీధర్ రావు, బాల సుదీర్ రావు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మిరుదొడ్డి

అక్బర్‌పేట-భూంపల్లిలో గురువారం భూంపల్లి గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ సిబ్బంది ఎరుమని నర్సింలు తల్లి ఎల్లవ్వ మూడురోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఇటి విషయం తెలుసుకున్న ఎస్సీ,ఎస్టీ కమిషన్ బక్కి వెంకటయ్య గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి హెూదార్చారు. బక్కి వెంకటయ్య తో పాటు భూంపల్లి మాజీ ఉప సర్పంచ్ వడ్ల ప్రభాకర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు అయితం శ్రీనివాస్ నాయకులు పర్స స్వామి ఇంద్రము నందాల కిషన్ వడ్ల బాలచారి తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



నవతెలంగాణ- రాయపోల్

బాధిత కుటుంబానికి బియ్యం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు బీజేపీ దుబ్బాక నియోజకవర్గం మాన్ కీ బాత్ కన్వీనర్ ముత్యాల శ్రీనివాస్. గురువారం దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో బైండ్ల నర్సింలు గత మూడు రోజుల క్రితం గుండెపోటుతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బైండ్ల ఆంజనేయులు, బొల్లం సాయిలు, బొల్లం రాజేష్ కుమార్, ముత్యాల బాలకృష్ణ, శ్రీకాంత్, ఎల్లయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పలు మండలాల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు


బెజ్జంకి


సిద్దిపేట


సిద్దిపేట


గజ్వేల్‌రూరల్


గజ్వేల్‌రూరల్


ములుగు


చేర్యాల


హుస్నాబాద్ రూరల్


గజ్వేల్


గజ్వేల్


గజ్వేల్


కోహెడ


మద్దూరు


రాయపోల్


రాయపోల్


జగదేవపూర్

నవతెలంగాణ-బెజ్జంకి

బ్రిటిష్ పరిపాలనలో అణచివేతకు గురైన భారత దేశ పున్జ నిర్మాణంలో తొలి ప్రధాని పడిట్ జవహర్ లాల్ నెహ్రూ కీలక పాత్ర పోషించారని ఏఎంసీ చైర్మెన్ పులి క్రిష్ణ కొనియాడారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నెహ్రూ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు శానగొండ శ్రవణ్, రొడ్డ మల్లేశం, లింగాల శ్రీనివాస్, జెల్ల ప్రభాకర్, కత్తి రమేశ్, లింగాల బాబు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట: పట్టణంలోని కాకతీయ టెక్నో హైస్కూల్లో భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని, జాతీయ బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి మెదక్, కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి జగ్గు మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ చిన్ననాటి నుంచి విద్యార్థులు మహనీయుల అడుగుజాడల్లో పయనించి, సమాజ దిశా-నిర్దేశకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. చిన్నారి విద్యార్థులు వేసిన వివిధ వేషాధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. వేషాదారణ వేసిన విద్యార్థులకు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థులను అభినందించి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య సీబీఎస్ పాఠశాలలో: పట్టణంలోని శ్రీ చైతన్య సీబీఎస్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర సమరయోధులు సుభాష్ చంద్రబోస్, గాంధీజీ, ఝాన్సీ లక్ష్మీబాయి, చాచా నెహ్రూ వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. పిల్లల్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ మాట్లాడుతూ బాల్యం భగవంతుడు ఇచ్చిన వరమని, పిల్లల మనసులు పువ్వులంతా స్వచ్ఛగా ఉంటాయని, నెహ్రూకు పిల్లలతో అనుబంధం ఎక్కువ అని, ఆయన ఎక్కడికి వెళ్లినా ఆయన కళ్ళు వెతికేది పిల్లల కోసమే, అందుకే నెహ్రూకు 'చాచా నెహ్రూ' అనే పేరు వచ్చిందని, నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. వివిధ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గజ్వేల్‌రూరల్: గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్ ప్రజ్ఞాపూర్‌లో ఎస్ఎస్సీ, సీబీఎస్ఈ భారత తొలి ప్రధాని జవహర్ నెహ్రూ జన్మదిన వేడుకలను విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. గురువారం జవహర్ లాల్ నెహ్రూ విగ్రహానికి పాఠశాల డైరెక్టర్ థామస్ రెడ్డి పూలదండ వేసి పిల్లల పండుగను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రాయప్ప మాట్లాడుతూ నెహ్రూ జన్మదిన ఘనంగా నిర్వహించమన్నారు. భారతదేశంలో నెహ్రూ మరణాంతరం అతని పుట్టినరోజు జాతీయ చిల్డ్రన్స్ డే గా ప్రకటించడం జరిగిందని గుర్తుకు చేశారు. దేశమంతటా బాలల దినోత్సవం గా చేసుకుంటారని, నెహ్రూకి పిల్లలంటే ఇష్టమన్నారు. సమాజంలో ఎలా పిల్లలు ఉండాలి, మంచి చెడులను ఎలా గ్రహించాలని తెలిపే వారన్నారు. పిల్లలు చాచా నెహ్రూ అని పిలిచేవారని, మనలో భయం ఉండొద్దని, ఇతరతో చర్చించుట వలన విజ్ఞానం పెరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి ఆధ్వర్యంలో: లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి ఆధ్వర్యంలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం ప్రజ్ఞాపూర్‌లోని ప్రాథమిక పాఠశాలలో క్లబ్ ఆఫ్ మహతి ఆధ్వర్యంలో బాల బాలికలకు బిస్కెట్స్ చాక్లెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి అధ్యక్షురాలు సునీత రెడ్డి, సెక్రెటరీ ఉమారాణి మాట్లాడుతూ అంతర్జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకొని చిన్నారి బాల బాలికల సమక్షంలో బాలల దినోత్సవం వేడుకలు నిర్వహించమన్నారు. చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించడం జరిగిందన్నారు. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో, ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

ములుగు : మండలంలోని సింగన్న గూడ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత ప్రథమ ప్రధాని చాచా నెహ్రూ జన్మదినం సందర్భంగా పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ(చిల్డ్రన్స్ డే)వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం విద్యార్థిని విద్యార్థులు ఉపన్యాసాలు, పాటలు, నృత్యప్రదర్శనలు వంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ప్రమీల అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చేర్యాల : భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా గురువారం చేర్యాల పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో నెహ్రూ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీకాంత్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పుర్మ ఆగంరెడ్డి, కౌన్సిలర్లు ఆడెపు నరేందర్, ముస్త్యాల యాదగిరి, మండల మాజీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, కాటం శ్రీనివాస్,ఎండీ.జహీరోద్దిన్, గుస్క కృష్ణ,ఎండీ. ఖాజా, అంబాల రాము గౌడ్ పాల్గొన్నారు.

హుస్నాబాద్ రూరల్ : హుస్నాబాద్ పట్టణంలోని మల్లె చెట్టు చౌరస్తాలో పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని గురువారం మున్సిపల్ చైర్మెన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ భారతదేశ తొలి ప్రధాని, భారత స్వతంత్ర పోరాటం నాయకులని అన్నారు. భారతదేశం అభివృద్ధి కోసం నూతన సంస్కరణలు కూడా ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, కొంకటి నళిని దేవి, బోజు రమాదేవి, పున్న లావణ్య, పేరుక భాగ్యరెడ్డి, చిత్తారి పద్మ రవి, వల్లపు రాజు, బొజ్జ హరీష్, వాల సుప్రజా పాల్గొన్నారు.

గజ్వేల్: గజ్వేల్ మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ బూరుగుపల్లి పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ప్లాస్టిక్ వస్తువుల నిషేధంపై అవగాహన కలిగించడానికి గజ్వేల్ లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ పూర్వ అధ్యక్షులు, పాఠశాల ఉపాధ్యాయులు వి. సత్యనారాయణ పాఠశాలలోని విద్యార్థులందరికీ జ్యూట్ బ్యాగులు అందజేశారు. ఈ సందర్భంగా వి. సత్యనారాయణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ గజ్వేల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని ముఖ్యంగా విద్యార్థుల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు ఆరోగ్యం పై పలు వైద్య రంగ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలియచేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ఉపన్యాసం, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిష్టారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, టీ.శ్రీనివాస్ రెడ్డి. అర్జున్, రఫిక్, కవిత, ప్రసన్న లక్ష్మీ విద్యార్థులు పాల్గొన్నారు.

సింగాటం ప్రాథమిక పాఠశాలలో: గజ్వేల్ మండలంలోని సింగాటం ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సంతోష్ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని ఆయనకు బాలలంటే ఎంతో ఇష్టం కావున జాతీయ స్థాయిలో బాలల దినోత్సవం చేసుకుంటారని తెలియజశారు. విద్యార్థులందరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటూ చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కుకు నూరి శేఖర్, యశోద కృష్ణ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో: బాలల దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లోని లిటిల్ చాంప్ ప్లే స్కూల్‌లో గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. చిన్నారులకు బిస్కెట్లు అరటి పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, భాగ్యలక్ష్మి దుర్గా ప్రసాద్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజారాం మాట్లాడుతూ అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం అభినందనీయమని విద్యార్థి దశనుండే క్రమశిక్షణ అలవర్చుకొని భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలని చిన్నారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నర్సింగరావు, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, లయన్ నేతి శ్రీనివాస్, లయన్ దొంతుల సత్యనారాయణ, గంజి లక్ష్మయ్య, లిటిల్ చాంప్ ప్లే స్కూల్ కరస్పాండెంట్ సత్యం, టీచర్ శిరీష, బాల లక్ష్మి, మౌనిక, లాహరిక, స్వప్న, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మద్దూరు : మండలంలోని నర్సాయపల్లి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లో నవంబర్ 14 చాచా నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీడీపీఓ రమాదేవి, ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పుష్పలత, సిఆర్పి భార్గవి, అంగన్వాడీ టీచర్ శ్రీమతి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాయపోల్: నేటి బాలలే రేపటి పౌరులని పాఠశాల తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణం అవుతుందని ఇందుప్రియాల్ అంగన్వాడీ టీచర్ మహమ్మద్ సుల్తాన అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ అంగన్‌వాడి 3వ కేంద్రంలో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం జాతీయ బాలల దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పాఠశాల తరగతి గదిలోనే దేశ భవిష్యత్ నిర్మాణం అవుతుందని, అలాంటి పాఠశాలలో ఉపాధ్యాయుల చేత విద్యాభ్యాసం నేర్చుకుని తల్లిదండ్రులకు గ్రామానికి గొప్ప పేరు తీసుకురావాలన్నారు. కాబట్టి విద్యార్థులు అందరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా పెంటమ్మ, మహిళలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


దౌల్తాబాద్ అంగన్వాడీ కేంద్రంలో: భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి అయిన జవహర్ లాల్ నెహ్రూ జయంతిని జాతీయ బాలల దినోత్సవంగా అంగన్వాడీ కేంద్రంలో ఘనంగ నిర్వహించడం జరిగిందని దౌల్తాబాద్ అంగన్వాడీ టీచర్ ప్రతిభ అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండల కేంద్రం అంగన్వాడీ కేంద్రంలో బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని స్వీట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. జవహర్ లాల్ నెహ్రూ గురించి విద్యార్థు లకు వివరిం చామన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలు విద్యార్థులకు తెలియ ఎజేశారు. నెహ్రూకు చిన్న పిల్లలంటే ఎంతో ఇష్టమని అందుకే ఆయన జయంతి రోజును జాతీయ బాలల దినోత్సవంగా దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా, విద్యార్థులు, గర్భిణీ బాలింత మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

జగదేవపూర్: మండల కేంద్రంలో గల అక్షర పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవంను గురువారం నిర్వహించారు. బాలల దినోత్సవంలో భాగంగా విద్యార్థుల ఆటాపాటలు పలువురిని ఆకర్షించాయి. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను యాజమాన్యం అందజేశారు. బాలల దినోత్సవం ప్రత్యేకతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ రామస్వామి, ప్రిన్సిపాల్ సంతోషి జ్యోతి రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సుదర్శన్, ఇంచార్జి రేణుక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కోహెడ: మండల కేంద్రంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం, శ్రీ ఆదర్శ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠశాలను బోధించారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా మారి పాఠ్యాంశాలు బోధించడం గొప్ప అనుభూతి కలిగించిందని సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎన్.వినయ్‌థామస్, స్పెషల్‌గెస్ట్ బిజూ సెల్వరాజ్, అకాడమిక్ ఇంచార్జీ హన్సీ, శ్రీ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శైలజ, కరస్పాండెంట్ అంజయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మున్సిపల్‌పై జెండా ఎగురవేసేలే పనిచేయాలి


● బీజేపీ పార్లమెంట్ కోకన్వీనర్ నలగామ శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండాను ఎగరవేసేలా కార్యకర్తలు పని చేయాలని ఆ పార్టీ పార్లమెంట్ కన్వీనర్ నలగామ శ్రీనివాస్ అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో స్థానిక ఎస్ కన్వెన్షన్ హాల్లో బీజేపీ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్న నలగామ శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి వార్డులో బీజేపీ గెలిచే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఇప్పటివరకు మెరుగైన సభ్యత్వం చేసిన బీజేపీ కార్యకర్తలను అభినందిస్తూ రాబోయే రోజుల్లో బలమైన బూత్ కమిటీలను వేసుకొని మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ధరం గురువా రెడ్డి, యెల్లు రామిరెడ్డి, కుడికియాల రాములు, ఉప్పల మధుసూదన్, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శులు మహేందర్, మంద వెంకట్ బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులు నాయిని సందీప్, మడ్డూరి నరసింహ, చెప్యాల వెంకటరెడ్డి, మైస విజయ్, వడ్డేపల్లి ప్రసాద్, కిష్టా గౌడ్, తదితరులు పాల్గొన్నారు

నేడు సిద్ధప్ప వరకవి ఆశ్రమంలో కార్తీక పౌర్ణమి వేడుకలు



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని గుండారెడ్డిపల్లి సిద్ధప్ప వరకవి ఆశ్రమంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ నిర్వాహకులు అనంతవరం మాణిక్యలింగం తెలిపారు. సిద్ధప్ప వరకవి విగ్రహం వద్ద పూజలతోపాటు, సరస్వతి ఆలయం వద్ద గాయత్రి యజ్ఞం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఆశ్రమంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేస్తామని పేర్కొన్నారు. ఉమ్మడి నిజామాబాద్, మెదక్ తదితర ప్రాంతాల నుంచి ఇప్పటికే సిద్ధప్ప శిష్యులు ఆశ్రమానికి చేరుకున్నట్లు తెలిపారు. శిష్యులచే భజన కార్యక్రమాలు ఉంటాయని ఆయన శిష్యులు అధిక సంఖ్యలో హాజరవ్వాలని కోరారు.

నేటి నుంచి నవయుతన శ్రీరామ యాగ మహోత్సవం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి మండలం ఫసల్‌వాదిలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో శుక్రవారం నుంచి 17 వరకు నవయుతన శ్రీరామ యాగ మహోత్సవ కార్యక్రమం జరుగుతుందని వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు. ఫసల్వాదిలోని ఆశ్రమంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒకే శిలలో శ్రీరాముని పది పరివారాలతో విగ్రహాన్ని తయారు చేసినట్లు చెప్పారు. ప్రపంచంలోనే మొదటిసారిగా నవయుతన శ్రీరామ దేవాలయాన్ని నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. మూడు రోజులపాటు జరిగే మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో విద్యాపీఠం సభ్యులు దారం సంజయ్ కుమార్, ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.

ఈజీఎస్ పనుల సోషల్ ఆడిట్

నవతెలంగాణ-న్యాల్ కల్

మామిడిగిలో 2023- 2024 సంవత్సరంలో చేపట్టిన ఈజీఎస్ పనులు ఆడిట్ చేయడం జరిగింది. మామిడిగి పంచాయతీలో జరిగిన పూడికతీత, ఉపాధి పనులు కొలతలు, ఎన్ని జాబ్ కార్డులు, అప్డేట్లు సోషల్ ఆడిట్ డీఆర్పీలు వివరించారు. ఉపాధి హామీ పనుల సోషల్ ఆడిట్ గ్రామస్తులతో గ్రామ సభ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ గౌసొద్దీన్, డీఆర్పీ లు గ్రామస్తులు ఉన్నారు.

పదోతరగతి విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకోవాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

మామిడిగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మామిడిగి పాఠశాల హెచ్ఎం చంద్రకళ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ముందుకు రాణించాలని అన్నారు . వెనుకబడిన విద్యార్థు లపై తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ చూపా లన్నారు. వార్షిక పరీక్షలకు అనుగుణంగా పాఠశాలలో ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు జరుగుతున్నా యన్నారు. .విద్యా ర్థులు నిరంతరం పాఠశాలకు వచ్చే విధంగా తల్లిదండ్రుల బాధ్యత తీసుకోవాలన్నారు. హెచ్ఎం చంద్రకళ, ఉపాధ్యా యులు గోవింద్, విద్యార్థులు తల్లిదండ్రులు ఉన్నారు.

ఇంటింటి సర్వేను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్

నవతెలంగాణ-తూప్రాన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక విద్య కుల వైద్య రాజకీయ, సమగ్ర ఇంటింటి సర్వేను మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్ పరిశీలించారు. 12వ వార్డు కౌన్సిలర్ జమాల్పూర్ లక్ష్మీబాయి నర్సోజీతో కలిసి 12వ వార్డు యందు ఎన్యుమరేటర్ మన్నె భాస్కర్ చేస్తున్న సర్వేను మున్సివల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, మల్లేష్ లింగం యాదవ్, శ్రీకాంత్, శ్రీనివాస్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



ఉప కేంద్రంలో డీఈ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం

నవతెలంగాణ-నార్సింగి

రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల వరకు గృహాలకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుందని, వినియోగదారులు విద్యుత్ చౌర్యం మానుకోవాలని విద్యుత్ శాఖ తూప్రాన్ డీఈ గరత్మంత రాజు అన్నారు. రామాయంపేట డివిజన్ పరిధిలోని నాలుగు ఉప కేంద్రాలైన రామాయంపేట, నిజాంపేట్, చేగుంట, నార్సింగిలో ప్రతి నెల ఒక డివిజన్‌లో నిర్వహించే విశేష సమావేశం గురువారం నార్సింగి ఉపకేంద్ర ఏఈ సీహెచ్ స్వామి ఆధ్వర్యంలో నార్సింగి ఉప కేంద్రంలో నిర్వహించారు. విశేష సమావేశంలో భాగంగా ఉప కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో విద్యుత్ మీటర్ల తనిఖీ చేసారు. తనిఖీ కార్యక్రమంలో రామాయంపేట, తూప్రాన్ డివిజన్ల విద్యుత్ శాఖ ఏడీలు, తొమ్మిది ఏఈలు డీపీఏ విభాగం, ఏపీటీఎస్ విభాగం వారు పాల్గొంటున్నారు.



విశేష తనిఖీలో భాగంగా ఇంటింటికి వెళ్లి విద్యుత్ మీటర్ల ను పరీక్షించి అందులో విద్యుత్ చౌర్యం కోసం ఏమైనా చేయడం జరిగిందా, మీటర్ సరిగ్గా పని చేస్తుందా, ఏమైనా సమస్య ఉందా అన్న విషయాలను పరిశీలించారు. సమావేశంలో డీ.ఈ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు పెన్షనర్స్ అసోసియేషన్ బహుమతుల ప్రధానం

నవతెలంగాణ-రామచంద్రాపురం:

చిల్డ్రన్స్ డే సందర్భంగా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల నాగులపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉత్తమ విద్యార్థులకు రామచంద్రాపురం ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానం చేశారు. 2023-24 సంవత్సరం కు చెందిన పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన మధుసూదన్, శాలిని, శ్రావణి, ఆకాష్, కీర్తన, కీర్తన, నాదిని అనే ఏడు మంది విద్యార్థులకు పెన్షన్ అసోసియేషన్ సభ్యులు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు నాగభూషణం, రాములు, మోహన్ రెడ్డి, శంకర్, బసవరాజ్,



విట్టల చారి, శర్మ, రాఘవేంద్ర చారి, ప్రతాప్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, గోపాల్, శ్రీరామ శాస్త్రి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ- ఐడీఏ బొల్లారం

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతినగర్ కాలనీలో నివసముంటున్న రుక్మిణీ (45) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. మృతి చెందిన రుక్మిణీకి ఎవ్వరూ లేకపోవడంతో విషయం తెలుసుకున్న బొల్లారం మున్సిపల్ బీజేపీ టౌన్ అధ్యక్షులు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అంత్యక్రియల నిమిత్తం రూ.10 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సహాయం చేయడానికి నేనెప్పుడూ ముందు ఉంటున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేసినందుకు కాలనీ వాసులు ఆనంద్ కృష్ణారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.



కౌన్సిలర్ చంద్రారెడ్డి ఆర్థిక సాయం

నవతెలంగాణ- ఐడీఏ బొల్లారం

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతినగర్‌లో నివసించే ఒడిశా రాష్ట్రానికి చెందిన రుక్మిణి(45) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబానికి భరోసా కల్పించారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలుస్తూ అంత్యక్రియల నిమిత్తం యువజన నాయకుడు ప్రవీణ్ రెడ్డి ద్వారా రూ.5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు శేఖర్, విజయ్, దత్తు, దిలీప్, సాయి, ఓంకార్, భీమ రావు, రాజు, మహంతి, శంకర్, కిషోర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

సీఐకు రివార్డు అందజేసిన ఎస్పీ

నవతెలంగాణ-తూప్రాన్

మెదక్ జిల్లా తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో 10 కిలోల గంజాయి పట్టుకున్న కేసును చేదించిన తూప్రాన్ సీఐ రంగ కృష్ణకు జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి గురువారం రివార్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, కానిస్టేబుల్ రాజు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా బాలల దినోత్సవం



నవతెలంగాణ-రామచంద్రాపురం:

రామచంద్రాపురం, భారతి నగర్ డివిజన్లు, తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలలో గురువారం చిల్డ్రన్స్ డే ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ రెడ్డి మరియు తెల్లాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ లలిత, వైస్ చైర్మన్ రాములు గౌడ్ మరియు వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వివిధ పాఠశాలల్లో చిల్డ్రన్స్ డే వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలను నిర్వహించారు. వివిధ విభాగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతుల ప్రధానం చేశారు.

నవతెలంగాణ-జిన్నారం



నవతెలంగాణ-సదాశివపేట



నవతెలంగాణ-చౌటకూర్



భేల్ లో ఘనంగా నెహ్రూ జయంతి

నవతెలంగాణ-రామచంద్రాపురం:



భారత మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతిని గురు వారం భేల్ కంపెనీ యాజమాన్యం ఆధ్వ ర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కంపె నీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.బి రాజా, జనరల్ మేనేజర్లు, డీఆర్డీఓలు, సీనియర్ అధికారులు, యూనియన్ నాయకులు, అసోసియేషన్ ప్రతినిధులు నెహ్రూ జయంతి సందర్భంగా నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం భారతదేశానికి నెహ్రూ చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులకు అక్షరాభ్యాసం



నవతెలంగాణ-న్యాల్ కల్

నిరక్షరాస్యులను అక్షరాసులుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం నవభారత సాక్షరత కార్యక్రమం చేపట్టింది. గురువారం మామిడిగి, చాల్కి, న్యాల్‌కల్, హద్నూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అక్షరాభ్యాసం పెంచేందుకు నవభారత సాక్షరత కార్యక్రమాలు నిర్వహించారు. 15 నుండి 35 సంవత్సరాల వయసున్న నిరక్షరాస్యులకు 7, 8, 9, తరగతుల విద్యార్థులు అక్షరాభ్యాసం చేసే విధంగా వారి కుటుంబంలో నిరక్షరాస్యులను తీర్చిదిద్దాలని వయోజన విద్యా జిల్లా అధికారి వెంకట్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. ఎంఈఓ మారుతి రాథోడ్, పాఠశాల హెచ్ఎంలుచంద్రకళ, చంద్రశేఖర్, సచ్చితానంద రెడ్డి, ఉపాధ్యాయులు గోవింద్, విద్యార్థులు తదితరులున్నారు

ఘనంగా అఖిల భారత సహకార వారోత్సవాలు

నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో డైరెక్టర్ మైలారంబాబు ఆధ్వర్యంలో 71వ అఖిల భారత సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు సహకార సంఘం సప్తవర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సహకార సంఘంలోని రైతులకు పంట రుణాలు, వ్యవసాయ ఉపకరణాల కొనుగోలు, ట్రాక్టర్ తదితర వాటి కోసం తక్కువ వడ్డీతో రుణాలు ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు గుర్రాల స్వామి, సిద్ది రాములు, నేనావత్ చీన్యా, నరసింహా చారి, భిక్యా నాయక్, సంపత్ రెడ్డి, సత్యం, ఆర్గం సీఈఓ నరసింహులు, సిబ్బంది స్వప్న, స్వామి, నరేష్, రైతులు మల్లారెడ్డి, బొంద్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

